

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

సంపుటి : 14 | సంచిక : 145 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 25-05-2026 | పేజీలు :12 | వెల :03/-


దంచికొట్టిన సన్‌రైజర్స్



# చక్కాగా తీర్చిదిద్దబడి



మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ కె.బెడ్డగుడ గ్రామంలో ఉన్న మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల రూపురేఖలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అందంగా తయారైంది. దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ సహకారంతో భవనాల ఆధునికీకరణ, మౌలిక వసతులు కల్పించారు. మారిన కె.బెడ్డగుడ ఎంపీపీ స్కూల్ రూపురేఖలు. మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ కె.బెడ్డగుడ గ్రామంలో ఉన్న మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల రూపురేఖలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ సహకారంతో భవనాల ఆధునికీకరణ, మౌలిక వసతులు కల్పించారు.

# ప్లే ఆఫ్స్‌కు రాజస్థాన్



ఐపీఎల్ 2026లో భాగంగా వాంఖడే స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌పై ముంబై ఇండియన్స్ 30 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఆర్ఆర్ నిర్దేశించిన 206 పరుగుల లక్ష్య ఛేదనలో ఎంఐ పూర్తిగా తడబడింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 175 పరుగులకే పరిమితమైంది. ఈ విజయంతో రాజస్థాన్ రాయల్స్ ఇతర సమీకరణాలతో సంబంధం లేకుండా 16 పాయింట్లతో నేరుగా ప్లే ఆఫ్స్‌కు చేరుకుంది. దీంతో పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ టోర్నీ నుంచి ఎలిమినేట్ అయ్యాయి. కాగా మే 27న ముల్లాన్‌పూర్ వేదికగా జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది.

# నేరం జగన్ నైజం-పయ్యావుల కేశవ్

**- గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్**



అమరావతి, మే 25: మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందులలో వైఎస్ రాజారెడ్డి అకృత్యాలను వివరించారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబం అయితే... జగన్ దాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. జగన్ అరాచక రాజకీయాలపై యువత ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

ఓ ఇంటిని డైనమేట్లు పెట్టి పేల్చేసిన ఘటనను ఇప్పటికీ ఎవ్వరూ మరిచిపోలేదన్నారు. తన ప్రత్యర్థుల మీద దాడి చేయించి... అదే సందర్భంలో వేరే చోట ఉన్నట్టు సృష్టించుకోవడం అనేది వైఎస్ కుటుంబంతోనే మొదలైందని అన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాలి.. కడప జిల్లాలోని లింగాల మండలంలో ముగ్గురు టాప్ లీడర్లను భయపెట్టి లొంగదీసుకున్నారని పయ్యావుల ఆరోపించారు. ఇలాంటివి పదుల సంఖ్యలో పులివెందులలో జరిగాయన్నారు. రాజారెడ్డి నుంచి మొదలుకుని పులివెందులలో జరిగిన ఘటనలపై పుస్తకం వేస్తామన్నారు.ఇదీ రాజారెడ్డి చరిత్ర అని చెప్పుకొచ్చారు.

జగన్ బాధితుడు కాదని.. నిందితుడంటూ వ్యాఖ్యానించారు. జగన్ వచ్చినప్పుడల్లా కొత్త వాదన తెస్తారన్నారు. వివేకా హత్య కేసులో ఏం జరిగిందో నిక్కరు వేసుకున్న కుర్రాడు కూడా చెబుతాడని.. అలాంటి వాటిల్లో కూడా జగన్ అసత్యాలు చెబుతున్నారు' అంటూ దుయ్యబట్టారు.వైఎస్ కుటుంబంతోనే రాజకీయాలు నేరమయ్యాయని.. రాజకీయాల్లోకి ఫ్యాక్షన్ తెచ్చారని మంత్రి మండిపడ్డారు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీమలో ఫ్యాక్షనిజానికి అండగా నిలిచిందని ఆరోపించారు. గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్' అని స్పష్టం చేశారు.

# తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలి-బాలకృష్ణ



తెలుగు రాష్ట్రాల్లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆకాంక్షించారు. ఆదివారం విజయవాడలో ఏపీ చలనచిత్ర టెలివిజన్, నాటక అభివృద్ధి సంస్థ కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఏర్పాటు అయిందని గుర్తు చేశారు.2017లో ఆంధ్రప్రదేశ్‌లో అంబికా కృష్ణ ఆధ్వర్యంలో ఎఫ్‌డీసీ ఏర్పాటు చేశారన్నారు .

# ఇలాగైతే గణన ఎలాగ?



జిల్లాలో కొనసాగుతున్న ఇళ్ల గణనలో గణకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి పెద్ద కొన్ని ప్రశ్నలకు సర్వేకు సంబంధించి జవాబు దాటేస్తుంటే మరికొన్ని చోట్ల డోర్ నెంబరు కలిగి శాశ్వతంగా, తాత్కాలికంగా మూతపడ్డ ఇళ్లతో సమస్యలు తీవ్రమవుతున్నాయి. బంగారుపాళ్యం మండలంలోని కమ్మనపల్లెలో ఇంటికి వేసిన తాళం. డోర్ నెంబరు ఉండీ మూతపడ్డ 84,184 వేల ఇళ్లతో సమస్యలు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లోని 13 మండలాల్లో ఇలాంటి సంకట పరిస్థితి అధికంగా ఉందని గణకులు వాపోతున్నారు. శాశ్వతంగా మూతపడ్డ ఇళ్లు 78,629.. తాత్కాలికంగా మూతపడ్డవి (డోర్ లాక్డ్) 5555 ఇళ్లున్నాయి. దీనివల్ల ఇళ్ల గణనలో చిత్తూరుజిల్లా వెనుకబడి పోతోంది.డోర్ నెంబర్లున్న ఇళ్ల పరిస్థితి ఇలాగుంటే డోర్ నెంబర్లు లేకుండా అక్కడక్కడా శివారులో వాటి గణన మరింత క్లిష్టంగా మారింది. ఈ క్రమంలో 30వ తేదీలోగా ఇళ్ల గణన ఎలా పూర్తి చేయాలనే దానిపై చర్చ జరుగుతోంది. 5,97,046 ఇళ్ల గణన పూర్తి .జిల్లాలో 28 మండలాలు, మూడు మున్సిపాలిటీలు, చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 5,87,827 ఇళ్లు ఉండగా.. ఆదివారం నాటికి 5,97,046 ఇళ్ల గణన పూర్తయింది. ఇందులో పలు సంవత్సరాలుగా కుటుంబ సభ్యులు నివాసాల్లేకుండా 84,184 ఇళ్లు ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు.ఇందులో మున్సిపాలిటీలు.. కుప్పంలో 3980, పలమనేరులో 4086, నగరిలో 2658, మండలాలు.. వీకోటలో 3457, బంగారుపాళ్యంలో 3007, గంగవరంలో 2757 చొప్పున (గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాల్లో) 78,629, చిత్తూరు నగరంలో 5555 ఇళ్లున్నాయి.

# కువైట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**



ఎన్నారై టీడీపీ అధ్వర్యంలో కువైట్‌లో ఆదివారం ఎన్టీఆర్ 104వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కువైట్ దేశంలోని పర్వానియాలో సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్, టీడీపీ యూత్ కువైట్ అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌ఖాన్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హాజరయ్యారు. టీడీపీ కోసం నిరంతరం పనిచేస్తున్న ఎన్నారై అభిమానులను అభినందించారు. ఖాదర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి ఘనంగా నిర్వహించారు. గ్రూప్ సభ్యులుగా కలిసి, ఎన్టీఆర్ చేసిన కృషిని గుర్తు చేశారు. అంతేకాకుండా ఎన్టీఆర్ చేపట్టిన అప్పటి రోజులను, సింహాగర్జన అలాగే, ధైర్యం, సాహసాలు, మంచిని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రజలు, కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిమ్మ ధర ఢమాల్

**ఏలూరు మార్కెట్లో నిమ్మకాయలు**

**కేజీ రూ.170 నుంచి రూ.70 పడిన వైనం**

నిమ్మ ధరలు హఠాత్తుగా పడిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతనెలలో 50 కేజీల బస్తా రూ.8,500 ఉండేది ప్రస్తుతం అదే బస్తా రూ.3,500కు అమాం తంగా పడిపోయింది.నిమ్మ ధరలు హఠాత్తుగా పడిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతనెలలో 50 కేజీల బస్తా రూ.8,500 ఉండేది ప్రస్తుతం అదే బస్తా రూ.3,500కు అమాం తంగా పడిపోయింది. ఇటీవలవరకు ఆశాజనకంగా ఉన్న ధర పడిపోవ డంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఏలూరు నిమ్మకాయల మార్కెట్ నుంచి కర్ణాటక, ముంబై, బెంగళూరు, మద్రాసు ఇతర ప్రాంతాలకు ముమ్మరంగా వ్యాపారులు ఇక్కడ నుంచే ఎగుమతి చేసేవారు. ప్రస్తుతం దిగుబడి తక్కువగా ఉండడంతో ఏలూరు మార్కెట్ యార్డుకు రోజుకు 20 నుంచి 30 లారీలు వస్తున్నాయి. జిల్లాలో అనేక ప్రాంతాల్లో రైతులు నిమ్మతోటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎగుమతులు లేక నిమ్మ రైతులు తీవ్రంగా నష్టపోయారు.



# కృష్ణ నందిలో న్యాయమూర్తి తంగమని పూజలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 24 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కృష్ణ నంది ఆలయంలో నంద్యాల జిల్లా సెకండ్ క్లాస్ సివిల్ కోర్టు న్యాయమూర్తి తంగమణి ఆదివారం పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో పాల్గొన్న న్యాయమూర్తికి వెంగళరెడ్డి పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు వెంకటాపురం శ్రీనివాసులు, శివ నంది ఆలయ చైర్మన్ మద్దిగారి పుష్పరాజు, తోట శ్రీనివాసులు, మద్దిలేటి, మదన భూపాల్, హుస్సేనయ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం న్యాయమూర్తి తంగమనికి శాలువాతో సన్మానించారు. అంతకుముందు కడమల కాల్వ గ్రామంలోని శివ నంది ఆలయంలో కూడా న్యాయమూర్తి తంగమణి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## కాటసాని రామభూపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర

**ఎస్టీ సెల్ సెక్రెటరీ ఎరుకల రాజు**

**పూలమాలలతో ఘన సత్కారం**

**పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తాం: ఎరుకల రాజు**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డిని, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డిని పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీగా నూతనంగా నియమితులైన ఎరుకల రాజు ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాలలోని వారి నివాసంలో కాటసాని రామభూపాల్ రెడ్డి, శివ నరసింహారెడ్డిలను ఎరుకల రాజు పూలమాలలతో ఘనంగా సత్కరించి, తమ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి సమిష్టి కృషి: ఈ సందర్భంగా ఎరుకల రాజు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి పార్టీలో కీలకమైన బాధ్యతలను అప్పగించినందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి అంకితభావంతో, క్రమశిక్షణతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకుల మార్గదర్శకత్వంలో, సమిష్టి కృషితో నంద్యాల జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలీయమైన శక్తిగా తీర్చిదిద్దడానికి శ్రమిస్తామని ఆయన పేర్కొన్నారు. హాజరైన ముఖ్య నాయకులు: ఈ మర్యాదపూర్వక సమావేశంలో వైఎస్ఆర్ సీపీ కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీ అక్కిమి హనుమంత రెడ్డి, 41వ వార్డు ఇంచార్జీ గంగులు, చిన్న మాధవ స్వామి, నాయుడు, పల్లె ప్రతాప్ రెడ్డి, పామయ్య, ప్రకాష్ రెడ్డి, మొహదీన్, మధు, కాంతరావులతో పాటు వార్డు పరిధిలోని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం: నంద్యాల జిల్లాలో ముమ్మరంగా 'స్టాప్ - వాష్ అండ్ గో'







**అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు హైవేలపై ప్రత్యేక నిఘా.**

**వాహన చోదకులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా ప్రధాన రహదారులలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిరోజు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించడం జరుగుతుంది. రాత్రి సమయాల్లో ప్రయాణించే వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. రాత్రి వేళల్లో మరియు తెల్లవారుజామున నిద్రమత్తు కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు వాహనాలను నిలిపివేస్తున్నారు. డ్రైవర్ల ముఖాలు కడుక్కునేలా చేసి, వారు సేదతీరిన తర్వాతే వాహనాలను ముందుకు అనుమతిస్తున్నారు. ప్రధాన హైవేలపై విస్తృత తనిఖీలు: కడప - నంద్యాల హైవే. కర్నూలు - విజయవాడ హైవే. నంద్యాల నుండి కర్నూలు ఎన్ హెచ్ 44 హైవే. కర్నూలు నుండి బెంగళూరు వైపు వెళ్లే ప్రధాన రహదారులు పై రహదారులతో పాటు జిల్లాలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా అర్ధరాత్రి వేళల్లో తిరిగే ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ బస్సులు మరియు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను ఆపి తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు సక్రమంగా ఉన్నాయో లేదో నిశితంగా పరిశీలిస్తు డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు ఖచ్చితంగా భద్రతా ప్రమాణాలు, జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు స్పష్టం చేశారు. అతివేగంతో వాహనాలు నడపడం, రాంగ్ రూట్ (తప్పుడు మార్గం) లో ప్రయాణించడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం మొదలగు నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే డ్రైవర్లపై మరియు వాహన యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా పోలీసులు ఈ ప్రకటన ద్వారా హెచ్చరించారు. ప్రజల సురక్షిత ప్రయాణానికి వాహనదారులు, ప్రయాణికులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలి

**కనీసవేతనము 26వేల రూపాయలు చెల్లిచాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ .**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో పనిచేస్తున్న ఉద్యోగుల విషయం చాలా దారుణంగా మారుతుంది ప్రతి నెల జీతం రూ. 18,892.00 వస్తుండగా కాంట్రాక్ట్ ఉద్యోగుల అకౌంట్లో కేవలము రూ. 13,392.00 మాత్రమే అకౌంటులో జమ చేస్తూ ఉన్నారు.. 2,000.00 రూపాయలు జి ఎస్ టి అని మరియు 2,000.00 రూపాయలు మెయింటెనెన్స్ చార్జీలు అని కాంట్రాక్ట్ ఉద్యోగుల కడుపు కోత కోస్తూ ఉన్నారు ...అదేవిధంగా చాలీచాలని జీతంతో ఇబ్బందిగా జీవనం కొనసాగుతూ ఉండగా మరియొక వైపు ఇతర స్టేట్ బ్యాంకులకు ట్రాన్స్ఫర్లు చేయడం చాలా బాధాకరంగా వ్యక్తం చేస్తూ ఉన్నారు... ఒకవేళ ఇతర బ్యాంకులకు బదిలీ చేయడం వల్ల వారికి ప్రయాణ ఖర్చులు, ఇంటి బాడుగలు, కరెంటు బిల్లులు, పిల్లల చదువులు, కుటుంబ జీవనం ఏ విధంగా వారు బ్రతకాలో ఒక్కసారి అధికారులు వారి యొక్క మంచి మనసుతో ఆలోచన చేయవలసినదిగా స్టేట్ బ్యాంక్ కాంట్రాక్టు ఉద్యోగులు తమ బాధను విధముగా తెలియజేయుచున్నారు. ఒకవేళ ఇతర బ్యాంకులకు బదిలీ చేయాలని ఉద్దేశం ఉన్నప్పుడు కాంట్రాక్టుల ద్వారా వారి యొక్క నెల జీతమును కాకుండా నేరుగా బ్యాంకు ద్వారానే కొంత జీతమును పెంచి నేరుగా వారి ఖాతాలో వేయడం వల్ల జి ఎస్ టి 2,000.00 మెయింటెనెన్స్ చార్జెస్ 2,000 .00 వారికి మిగులుబాటుగా ఉంటుంది. కాబట్టి దయచేసి పై అధికారులు దీని గమనించి కాంట్రాక్ట్ ఉద్యోగుల యొక్క బదిలీలను బ్యాంకు నుండి నేరుగా వారి నెల జీతం వేసే వరకు ఇతర బ్యాంకులకు బదిలీలు ఆపవలసినదిగా కోరుచున్నాము. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు ప్రకారం కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి స్టేట్ బ్యాంకుల్లో పనిచేసే కార్మికులుదాదాపు 250 మంది ఉన్నారు. వీరి ఆకలి కేకలను సమన్వయంగా అర్థం చేసుకొని ఉన్నతాధికారులు మానవతా దృక్పథంతో ఆలోచన చేయాలని. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

# బక్రీద్ పండుగను ప్రశాంతంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుపుకోవాలి

**- ఇమాముల సంఘం .**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ నందుగల కుబ్రా మసీదులో నంద్యాల జిల్లా ఇమ్మాముల సంఘం మరియు నంద్యాల జమియేతే ఉలేమా హిందూ అధ్యక్షులు అంజాద్ బాషా సిదికి ఆధ్వర్యంలోముఖ్యమైన సమావేశం నిర్వహించారు. రాబోయే పవిత్ర బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు అనుసరించాల్సిన విధానాలపై ఈ సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా సంఘం సంఘం ప్రతినిధులు మరియు మత పెద్దలు మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ రోజున ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన సమయపాలన పాటించి నిర్ణీత సమయానికి ఈద్గా లేదా మసీదులకు చేరుకుని నమాజ్ ఆచరించాలని కోరారు. నమాజ్ అనంతరం జరిగే పవిత్ర కుర్బానీ (త్యాగం) ప్రక్రియలో కేవలం పొట్టేళ్లను మాత్రమే కుర్బానీగా సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలను మరియు చట్టాలను గౌరవిస్తూ, బక్రీద్ పండుగ సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఆవులను వధించకూడదని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఒకవేళ ప్రభుత్వం ఆవును 'జాతీయ జంతువు'గా ప్రకటిస్తే, తామందరం దానికి పూర్తి మద్దతు ప్రకటిస్తామని ఈ సందర్భంగా పెద్దలు ఒక తీర్మానం ద్వారా వెల్లడించారు. కుర్బానీ అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇతరులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పండుగను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఇమ్మాముల సంఘం నిర్వాహకులు, జమియేతే ఉలేమా హిందూ ప్రతినిధులు, మౌలానా మహబూబ్ బాషా హ హాఫీస్ అబ్దుల్సలాం సాహెబ్ మౌల్విఅబ్దుల్ రవుఫ్ సాహెబ్ హాఫీజ్ అబ్దుల్ రజాక్ అబ్దుల్ రహమాన్ హాఫీజ్ అబ్దుల్ మజీద హాఫీస్ కాజా హాఫీస్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా 'కార్డెన్ అండ్ సెర్చ్' ఆపరేషన్లు





**నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం.**

**ప్రజల్లో భద్రతాభావం కల్పించేందుకు ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలు.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను ముందస్తుగా గుర్తించి అరికట్టేందుకు, ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని మరింత బలపరిచేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో శనివారం అర్ధరాత్రి, ఆదివారం తెల్లవారుజామున ముమ్మరంగా 'కార్డెన్ అండ్ సెర్చ్' ఆపరేషన్లు నిర్వహించారు. ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా, ముఖ్యంగా మాదకద్రవ్యాల నియంత్రణ కొరకు ఈ తనిఖీలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, రౌడీషీటర్లు ,నేర చరిత్ర గల వారి ఇల్లు పరిసర ప్రాంతాలలో తనిఖీలు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని పలు మోటార్ సైకిల్లు ఆటోలు స్వాధీనం చేసుకోవడంతో పాటు నాటు సారాయి ,అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పలు సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాలలో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు జరిగిన ప్రాంతాల వివరాలు: 1.వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగడగూడూరు గ్రామం 2.నందికొట్కూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షికారిపేట. 3.సుండిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడి తండా నందు. 4. జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని తుడిచెర్ల గ్రామం. 5.ఎన్. రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతమ్మతండా గ్రామం నందు పోలీసులు ప్రత్యేక బలగాలతో ప్రతి ఇల్లు,



వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ..'జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ లేదు. ప్రజల రక్షణే మా మొదటి ప్రాధాన్యత. ముఖ్యంగా యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్, గంజాయి) రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటాం మరియు గ్రామాల్లో, పట్టణాల్లో అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే డయల్ 112, 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి." ఈ తనిఖీల్లో సంబంధిత ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు, మరియు పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 25న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**వేసవి దృష్ట్యా సమయ మార్పు - ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 25వ తేదీ (సోమవారం)న జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.
ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాలు, మండల కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమ సమయాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా సమర్పించడంతో పాటు, ఎవవనిశీయ్ఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా, దాఖలు చేసిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల,



డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో అధికారులకు వినతులు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి వేదికకు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

# ఎబోలాపై ఏపీ ప్రభుత్వం దృష్టి -విమానాశ్రయాల్లో ప్రత్యేక నిఘా

**కల్వకుర్తి, మే 24 : పల్లె వెలుగు**

ఆఫ్రికా దేశాల్లో వేగంగా పెరుగుతున్న ఎబోలా కేసులు.అక్కడి నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే వైద్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే రోడ్డు మార్గాలపై కూడా నిఘా. ఆఫ్రికా దేశాలలో ఎబోలా వైరస్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ రంగంలోకి దిగింది. ముఖ్యంగా ఆఫ్రికాలోని కాంగో, ఉగాండా, సూడాన్ వంటి దేశాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని అంతర్జాతీయ ప్రయాణాలు జరిగే విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ విమానాశ్రయాలపై వైద్యారోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ వ్యవహారంపై అన్ని జిల్లాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎబోలా వైరస్ నియంత్రణకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేవలం విమానాశ్రయాలే కాకుండా, రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులు, అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే రోడ్డు మార్గాల్లోనూ నిఘా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రయాణికులలో ఎవరికైనా ఎబోలా వైరస్ లక్షణాలు కనిపిస్తే, వారిని తక్షణమే ఐసోలేట్ చేసి క్వారంటైన్‌కు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎబోలా వైరస్



నియంత్రణకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేవలం విమానాశ్రయాలే కాకుండా, రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులు, అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే రోడ్డు మార్గాల్లోనూ నిఘా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రయాణికులలో ఎవరికైనా ఎబోలా వైరస్ లక్షణాలు కనిపిస్తే, వారిని తక్షణమే ఐసోలేట్ చేసి క్వారంటైన్‌కు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ అయితే అప్రమత్తంగా ఉండటం అవసరమని అధికారులు పేర్కొంటున్నారు.

# దీవెన బండారుతో ముగిసిన గంగమ్మ జాతర







**దొర్నిపాడు మే 24 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు అంగరంగ వైభవంగా గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు కలిసికట్టుగా జాతరపండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, ఆదివారం అమ్మవారి సన్నిధానం నందు పాలేటియాగం, గ్రామ సమిష్టి భోజనాల సమర్పణ, మద్దిమాను యాగం,భీర్నాయుని కథ,ఆవులు పందేరముముట్టుట, దీవెన బండారు పంచుటతో జాతర వేడుకలనునిర్వహించారు బోనాలతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు, కటాక్షాన్ని పొందారు కుల,మత,రాజకీయాలకు అతీతంగఅమ్మవారి జాతరను ఘనంగా జరుపుకున్నారు.

# అనధికార ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు

**ప్రమాదాలు జరిగితే కేసులు సైతం నమోదు**

**సుందరీకరణ పాడు చేస్తే భారీ జరిమానా**

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు నగరంలోని కూడళ్లు, ప్రధాన రహదారులు, భవనాలపై అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మున్సిపల్ చట్టం ప్రకారం ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు, పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అనధికారంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వల్ల ప్రమాదాలు సంభవించినట్లయితే సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విపరీతమైన గాలులు వీచిన సమయంలో ఫ్లెక్సీలు వాహనాలపై పడే అవకాశం ఉండటంతో పాటు, వాటిని చూస్తూ వాహనదారులు ముందున్న పరిస్థితులను గమనించక ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా నగర సుందరీకరణ కోసం నగరపాలక సంస్థ లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతోందని, కూడళ్లు, డివైడర్లు, గోడలపై పోస్టర్లు అతికించడం, ఫ్లెక్సీలు కట్టడం ద్వారా నగర అందాన్ని పాడు చేస్తే భారీ జరిమానాలు విధించాల్సి వస్తుందని హెచ్చరించారు. కావున ప్రజలు, రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రైవేటు సంస్థలు మున్సిపల్ నిబంధనలు పాటించి నగర పరిశుభ్రత, సుందరీకరణ పరిరక్షణకు సహకరించాలని కమిషనర్ కోరారు.

# ఘనంగా టీపీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి, మే 24 : పల్లె వెలుగు**

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కు మార్‌గౌడ్ జన్మదిన వే డుకలను కల్వకుర్తి పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో ఆది వారం ఘనంగా జరుపు కున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, నాయకులు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కు మార్‌గౌడ్ జన్మదిన వే డుకలను కల్వకుర్తి పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో ఆది వారం ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కేకు ను స్థానిక నాయకులతో కలిసి కల్వకుర్తి మాజీ స ర్పంచ్ బృంగి ఆనంద్‌కు మార్ కట్ చేసి పంచి పెట్టారు. మహేశ్‌కు మార్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలీయ మైన శక్తిగా ఎదిగిందని ఆనంద్‌కుమార్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రె స్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు మబ్బు రామరాజు, మక్బూల్, నాయకులు రమాకాంత్ రెడ్డి, సోఫీ, జమ్ముల శ్రీకాంత్, గణేష్‌యాదవ్, చిన్న, నాని, శేఖర్, ఆరిఫ్, వెంక టేశ్, సురేష్, నవీన్, కరణ్, పరశురామ్, మహేష్ పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు, నేర చరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు

**నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి.**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**







**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## దేవరగట్టులో ప్రత్యేక పూజలు





**హోళగుంద పల్లె వెలుగు మే 24**

జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దేవరగట్టు లో ఆదివారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం, బిల్వ అర్చన, బండారు అర్చన నిర్వహించగా, అమ్మవారికి కుంకుమ అర్చన, ఆకు పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరి స్వామి, మనోహర్ స్వామి ప్రత్యేక పూజలు చేశారు. మెట్లకు చిన్నారులకు కుంకుమ, బండారు అట్టిస్తూ గిరి పైకి ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసి ప్రసాద వితరణ చేశారు.

## నేడు సోమవారం కర్నూలు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు నగరపాలక సంస్థ చల్లా ఓబులేసు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 09:30 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిూస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# వృత్తి పట్ల లెక్చరర్ల అంకితభావం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 24:**

చేసే పనిలో ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిస్వార్థంతో నిజాయితీగా, నిబద్ధతతో వ్యవహరించడమే చిత్తశుద్ధి. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా వృత్తిపట్ల బాధ్యతతో అంకితభావంతో నిర్వర్తిస్తున్న బండి ఆత్మకూరు కళాశాల లెక్చరర్లను అభినందించి తీరాల్సిందే! మరి కొద్ది రోజుల్లో కళాశాల తెరుస్తారు. వచ్చేవారు వస్తారు, పోయేవారు పోతారు, అయినా ఇవన్నీ మాకెందుకులే అని అనుకునేవారు ప్రస్తుత సమాజంలో లేకపోలేరు . అయితే ఎందుకు భిన్నంగా బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా పెట్టుకుని గ్రామాలలో పర్యటిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించే, ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమైన తరుణంలో బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన లెక్చరర్లు జీవీ రఘునాథరెడ్డి శివరామకృష్ణ చారి కిరణ్ కుమార్ తదితరులు ఓవైపు ఎగ్జామ్ సెంటర్లలో చీఫ్ సూపరింటెడెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లలో పనిచేస్తూ మరోవైపు గ్రామాలలో పర్యటిస్తూ, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని లక్ష్యంగా పెట్టుకుని గ్రామాలలో పర్యటిస్తున్నారు. ఆదివారం నాడు సెలవు రోజు అయినప్పటికీ విశ్రాంతి తీసుకుందామన్న ఆలోచనను పక్కనపెట్టి, ఈర్నపాడు, కడమల కాల్వ గ్రామాలలో లెక్చరర్ల బృందం పర్యటించింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా సొంత వాహనాలలో గ్రామాలలో ప్రచారం చేశారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు చేరడం వల్ల, వారికి వనగూరే సౌకర్యాలు, వసతులను గురించి చెప్పే ప్రయత్నాలు చేశారు. ప్రభుత్వ కళాశాలలో చేరడం వల్ల విద్యార్థులకు ఉత్తమమైన బోధన లభిస్తుందని, స్కాలర్షిప్పులు అందుతాయని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ కళాశాలలో చేరితే విద్యార్థుల భవిష్యత్తుకు డోకా ఉండదని నచ్చచెప్పుతున్నారు. ప్రైవేట్ కళాశాలలో చేరడం వల్ల, అడ్మిషన్ ఫీజులు, హాస్టల్ ఫీజులు, తదితర వాటితో తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మీ పిల్లలను బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని, లెక్చరర్లు జీవీ రఘునాథ్ రెడ్డి, ప్రసాద్, శివరామకృష్ణా చారి, కిరణ్ కుమార్, బాబా ఫక్రుద్దీన్ లు విజ్ఞప్తి చేశారు.

# విపత్కర వేళ యువత సేవాభావంతో ముందుండాలి







**కర్నూలు నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపు**

**గాలివానతో రోడ్లపై విరిగిన చెట్లను స్వయంగా సిబ్బంది తో కలిసి తొలగింపు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర అత్యవసర పరిస్థితుల సమయాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యల్లో ఎప్పుడూ యువత సేవాభావంతో ముందుండాలని కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి నగరంలో కురిసిన వర్షాలు, ఈదురుగాలుల ప్రభావంతో పలుచోట్ల చెట్లు విరిగి రహదారులపై పడిపోయినా ప్రదేశాలను ఆదివారం కమిషనర్ చల్లా ఓబులేసు పరిశీలించారు. వెంకటరమణ కాలనీతో పాటు పలు కాలనీల్లో స్వయంగా విరిగిన చెట్ల కొమ్మలను తొలగించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా బళ్ళారి చౌరస్తా, కృష్ణనగర్, సి.క్యాంపు, బి క్యాంపు ప్రభుత్వ సముదాయాల ప్రాంతం, జోహరాపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. వెంటనే గ్యాంగ్‌వర్క్ ఏర్పాటు చేసి, పూడికతీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విరిగిన చెట్ల తొలగింపు బాధ్యత ప్రధానంగా విద్యుత్ శాఖకు చెందినదైనా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ సిబ్బంది కూడా సమన్వయంతో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అన్ని శాఖలతో కలిసి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇలాంటి పరిస్థితుల్లో యువత సేవాభావంతో ముందుకు వచ్చి సామాజిక బాధ్యతగా పునరుద్ధరణ చర్యల్లో



భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.సిబ్బంది వచ్చేంత వరకు ఎదురుచూడకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, రవి, రమేష్, హుస్సేన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ప్రాజెక్టులపై ప్రభుత్వాల నిర్లక్ష్యం వీడాలి





**మే 31న 'సిద్దేశ్వరం అలుగు' మహాసభను విజయవంతం చేయండి.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి రాయలసీమకు సాగునీటి విషయంలో తీరని అన్యాయం జరుగుతూనే ఉందని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మే 31న నంద్యాల శివారులోని చాబోలు మెట్ట సమీపంలోని ఏ ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించనున్న "సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 10వ వార్షికోత్సవ మహాసభ" నేపథ్యంలో ఆదివారం బండిఆత్మకూరు మండలంలోని బి.కోడూరు, వెంగళరెడ్డిపేట, కడమలకాల్వ, ఈర్నపాడు గ్రామాలలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి నాయకులు సుంకరి రాఘవేంద్ర గౌడ్, పట్నం రాముడులు ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి సాగునీటి సమస్యలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ... వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన కేసీ కెనాల్ ద్వారా కర్నూలు, కడప జిల్లాల ప్రజలకు త్రాగునీరు మరియు రెండు లక్షల తొంభై వేల ఎకరాలకు సాగునీరు అందుతోందని తెలిపారు. కేసీ కెనాల్ స్థిరీకరణ కోసం గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్ట్ దాటి వందలాది టీఎంసీల నీరు దిగువకు వృథాగా వెళ్తున్నప్పటికీ కేసీ కెనాల్, తెలుగుగంగ ఆయకట్టుకు తగినంత నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుండ్రేవుల రిజర్వాయర్, సిద్దేశ్వరం అలుగు నిర్మాణాల కోసం బొజ్జా దశరథరామిరెడ్డి గారి నాయకత్వంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఎన్నో ఉద్యమాలు నిర్వహించిందని గుర్తుచేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఏ ముఖ్యమంత్రి వచ్చినా రాయలసీమ ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్య ధోరణే కొనసాగిందని, ఈ ప్రాంత ప్రజల కన్నీళ్లు తుడిచే శాశ్వత పరిష్కారాన్ని ఏ ప్రభుత్వం చూపలేదని నేతలు మండిపడ్డారు. మన నీటి హక్కుల కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ప్రజలంతా ఐక్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినప్పుడే హక్కులను సాధించుకోగలమని పేర్కొన్నారు. మే 31న జరిగే మహాసభకు బండిఆత్మకూరు మండలం నుండి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సమితి నాయకులు సుంకరి రాఘవేంద్ర గౌడ్, పట్నం రాముడులు విజ్ఞప్తి చేశారు.

# వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన మీర్జాపురం నాయకులు



**కొలిమిగుండ్ల ( మే 24 ) పల్లె వెలుగు న్యూస్ రిపోర్టర్ మహేష్ :-**

బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో మాజీ సమితి వైస్ ప్రెసిడెంట్ పోరెడ్డి నారాయణ రెడ్డి , ఆయన కుమారుడు పోరెడ్డి శ్రీరామి రెడ్డి , మాజీ సర్పంచ్ పీసీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన దాదాపు 100 వైసీపీ కుటుంబాలు.మీర్జాపురం గ్రామానికి చెందిన 100 కుటుంబాల వైసీపీ నేతలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి, తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి ఆహ్వానించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.అనంతరం పార్టీలో చేరిన వారితో ప్రత్యేకంగా సమావేశమైన మంత్రి మీర్జాపురంలో అధికంగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి .రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి తెలుగుదేశం పార్టీలో చేరామని పేర్కొన్న ఆయా నేతలు,గత 20 నెలల్లో బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకుందని పేర్కొన్న కొత్తగా పార్టీలో చేరిన నేతలు.బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధిని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో మాత్రమే సాధ్యమని భావించి, ఆయనకు మద్దతుగా నిలిచేందుకు తెలుగుదేశం పార్టీలో చేరామని తెలిపిన నేతలు.

# బక్రీద్ ను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి:ఎస్సై







**మహానంది,పల్లె వెలుగు**

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను సోదర భావంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మహానంది ఎస్సై ఎన్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మహానంది పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ.. రాబోయే బక్రీద్ పండగ పర్వదినాన్ని శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు.ఏదైనా సమస్య ఉంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని అన్నారు.యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తే ప్రమాదం ఉంటుందని కాబట్టి వివిధ వర్గాల మత పెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు.సోషల్ మీడియాను వేదికగా చేసుకొని కుల,మతాల మధ్యలో విభేదాలు సృష్టించే వీడియోలు, ఫొటోస్ పెడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఎలాంటి వదంతులను నమ్మకుండా భాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఎస్సై సూచించారు.

# బీఈడీ విద్యార్థుల అ'పూర్వ' కలయిక



**మహానంది,పల్లె వెలుగు**

మహానందిలోని అటవీశాఖ పర్యావరణ విద్యాకేంద్రంలో నంద్యాల విశ్వవాణి బీఈడీ కళాశాలలో శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు.ఆదివారం అటవీశాఖలో డీఆర్వోగా పనిచేస్తున్న రఘు ఆధ్వర్యంలో ఆత్మీయ కలయికను జరుపుకున్నారు. 2000-2001 సంవత్సరంలో విద్యను అభ్యసించిన తర్వాత రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉపాధ్యాయ వృత్తితోపాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో స్థిరపడిన మిత్రులందరూ కలుసుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయతంగా పలకరించుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ.. జీవితంలో విజయం సాధించడానికి, ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని పెంపోందించుకోవడానికి క్రమశిక్షణ అత్యంత కీలకమైంది అన్నారు. 25 సంవత్సరాల తర్వాత కలయిక చాలా ఆనందంగా ఉందన్నారు.

# హోరాహోరీగా సాగిన అనసూయమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ఫైనల్



**హులేబీడు జట్టు విజయం.. ముగిసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్**

**క్రీడా స్ఫూర్తితో ఆడాలి.. యువతకు నాయకుల పిలుపు**

**బహుమతులు అందజేసిన టిడిపి యువనాయకులు రాజేంద్ర గౌడ్,భువనేశ్వర్ గౌడ్,లక్ష్మీనారాయణ గౌడ్**

**హోళగుంద పల్లె వెలుగు -మే 24**





హోళగుంద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో వేసవి సెలవుల సందర్భంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనసూయమ్మ మెమోరియల్ రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎపిడిఎస్ హోళగుంద, హులేబీడు జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ముందుగా టిడిపి యువనాయకులు రాజేంద్ర గౌడ్, భువనేశ్వర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన హులేబీడు జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 128 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఎపిడిఎస్ హోళగుంద జట్టు 10 ఓవర్లలో 97 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో హులేబీడు జట్టు టోర్నమెంట్ విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ.50 వేల నగదు బహుమతితో పాటు కప్‌ను గోవింద్ గౌడ్, యువనాయకులు రాజేంద్ర గౌడ్, భువనేశ్వర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన ఎపిడిఎస్ హోళగుంద జట్టుకు రూ.30 వేల నగదు బహుమతితో పాటు కప్‌ను అందించారు. ఈ సందర్భంగా యువనాయకులు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంతో పాటు నైతిక, సామాజిక విలువలను అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువతకు తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బాగోడి రాము, మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్, తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్, మైనారిటీ అధ్యక్షుడు మోయిన్, బుడగ జంగాల రామాంజినీ, మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్, వీరేష్, తిమ్మారెడ్డి, హుసేన్ పీరా, కన్నయ్య, గిరి, పవన్, బిజెపి నాయకులు ప్రసాద్, జాంటి వీరేష్, ఆర్గనైజర్లు శాలి, అమాన్, మల్లయ్య, సిద్ధార్థ, మల్లి, బాగోడి శీను తదితరులు పాల్గొన్నారు.

# మంటల్లో కాలిపోయిన కర్రలు.. రైతు ఆవేదన

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన లక్కాకుల నారాయణ అరటితోటలో వేపచెట్టు వద్ద పంటకోసం భద్రపరుచుకున్న కర్రలు కాలిబూడిదయ్యాయి. ఆదివారం గ్రామ సమీపంలోని పంటపొలాల్లో గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను నిప్పు పెట్టడంతో మంటలు భారీగా చెలరేగి 1000 కర్రలు కాలి బూడిదయ్యాయి. వీటితోపాటు 70 అరటిచెట్లు మాడిపోయాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# నిప్పుల కొలిమిలా ఆంధ్రప్రదేశ్-తూర్పు గోదావరిలో 48.3 డిగ్రీలతో సీజన్ రికార్డు



పల్లె వెలుగు

తూర్పుగోదావరి జిల్లా చిట్యాలలో 48.3 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత నమోదు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో 44 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు. మరో 3 రోజుల పాటు తీవ్ర వడగాల్పులు తప్పవని ఏపీఎస్డీఎంఏ హెచ్చరిక. సోమవారం 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 166 మండలాల్లో వడగాల్పుల అంచనా కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలకు అవకాశం ఉందని వెల్లడి. ఆంధ్రప్రదేశ్‌లో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలను నమోదు చేస్తున్నాడు. ఆదివారం (మే 24) తూర్పుగోదావరి జిల్లా చిట్యాల వద్ద ఈ సీజన్‌లోనే అత్యధికంగా 48.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. రాబోయే మూడు రోజుల పాటు ఇదే తీవ్రత కొనసాగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. ఆదివారం పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల మార్కును దాటాయి. తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురంలో 48.3, ఉండ్రాజవరంలో 48.1 డిగ్రీలు నమోదవగా, పశ్చిమ గోదావరి జిల్లాలోని అత్తిలి, ఇరగవరం, తణుకులో 48.1 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. పల్నాడు జిల్లా పిడుగురాళ్లలోనూ 48.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా కుక్కునూరులో 47.3, కృష్ణా జిల్లా నందివాడలో 47.1 డిగ్రీల తీవ్రత కనిపించింది. వీటితో పాటు కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని అనేక మండలాల్లో 44 నుంచి 47 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బాపట్ల జిల్లా నిజాంపట్నంలో 46.2, కాకినాడ జిల్లా కాజులూరులో 46.5, ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో 45.7 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డవ్వడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. సోమవారం (మే 25) కూడా ఎండల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రాష్ట్రంలోని 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 166 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా కోనసీమ, గోదావరి జిల్లాలు, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 నుంచి 47 డిగ్రీల వరకు చేరవచ్చని హెచ్చరించింది. విజయనగరం, మన్యం, కాకినాడ, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో 43 నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఒకవైపు ఎండలు మండిపోతున్నా, మరోవైపు ద్రోణి ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మార్కాపురం, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని సూచించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని అధికారులు సూచించారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడరాదని హెచ్చరికలు జారీ చేశారు.

# తిరుమలలో బాట గంగమ్మ ఆలయం వరకు క్యూలైన్లు

దర్శనానికి 30 గంటలు



పల్లె వెలుగు

తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ. శ్రీవారి సర్వదర్శనానికి దాదాపు 30 గంటల సమయం. బాట గంగమ్మ ఆలయం వరకు చేరిన క్యూలైన్లు. నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు. నిన్న శనివారం 97 వేల మందికి పైగా స్వామివారి దర్శనం. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో విపరీతమైన రద్దీ నెలకొంది. శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. యాత్రికుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో క్యూలైన్లు బయటకు ఏకంగా బాట గంగమ్మ ఆలయం వరకు పొడిగించారు. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 24 నుంచి 30 గంటల సమయం పడుతున్నట్లు అధికారులు తెలిపారు. వేసవి సెలవులు, వారాంతం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు తరలివచ్చారు. రద్దీ తీవ్రతకు అనుగుణంగా టీటీడీ అధికారులు భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్నారు. క్యూలైన్లలో వేచి ఉన్నవారికి తాగునీరు, అల్పాహారం వంటివి అందిస్తున్నారు. టీటీడీ గణాంకాల ప్రకారం, నిన్న మే 23వ తేదీ శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 97,561 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 57,780 మంది యాత్రికులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే రోజున శ్రీవారి హుండీకి రూ. 3.76 కోట్ల ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.

# వనరుల దోపిడీ కోసమే యుద్ధాలు





అమెరికా సామ్రాజ్యవాద విధానాలపై ఇస్కఫ్ నేతల విమర్శలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రపంచవ్యాప్తంగా ఆయిల్, గ్యాస్, ఖనిజ వనరుల దోపిడీ లక్ష్యంగా సామ్రాజ్యవాద దేశాలు యుద్ధాలకు పాల్పడుతున్నాయని ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగ శ్రీధర్‌రావు ఆరోపించారు. యుద్ధాలు మానవాళికి వినాశనమే తప్ప అభివృద్ధికి దోహదం చేయవని, శాంతి ద్వారానే ప్రపంచ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కర్నూలులోని ప్రజా వైద్యశాల కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం ఇస్కఫ్ ఆధ్వర్యంలో "యుద్ధాలు వద్దు.. శాంతి కావాలి" అనే అంశంపై జిల్లా సదస్సు నిర్వహించారు. సమావేశానికి బి.సుంకన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తుంగ శ్రీధర్‌రావు మాట్లాడుతూ మొదటి, రెండో ప్రపంచ యుద్ధాల్లో కోట్లాది మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ప్రపంచ దేశాలపై ఆధిపత్యం కోసం అమెరికా వంటి దేశాలు కుట్రలు పన్ని యుద్ధాలను రెచ్చగొడుతున్నాయని విమర్శించారు. ఇతర దేశాల సహజ సంపదలపై కన్నేసిన అమెరికా, ఆయా దేశాల్లో అస్థిరత సృష్టిస్తూ యుద్ధాలకు కారణమవుతోందని ఆరోపించారు. యుద్ధాల వల్ల ప్రాణనష్టం, ఆర్థిక సంక్షోభం, ప్రజల నిరాశ్రయత్వం పెరుగుతున్నాయని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కే.రామాంజనేయులు మాట్లాడుతూ వెనిజులా, క్యూబా, అరబ్ దేశాల్లోని ఆయిల్, గ్యాస్ వనరులపై అమెరికా ఆధిపత్యం సాధించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ దౌర్జన్యాలకు పాల్పడుతోందని విమర్శించారు. పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. సీనియర్ లెక్చరర్ సి.రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మత ఆధిపత్యం, వనరుల దోపిడీ, రాజకీయ ఆధిపత్యాల కోసమే యుద్ధాలు కొనసాగుతున్నాయని అన్నారు. "శాంతి ఉంటే యుద్ధాలు ఉండవు.. యుద్ధాలుంటే శాంతి ఉండదు" అని వ్యాఖ్యానించారు. సమావేశంలో ఇస్కఫ్ రాష్ట్ర కార్యదర్శి వసంతకుమార్, సీనియర్ అడ్వకేట్ జి.నాగశేషయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.మునెప్ప, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.లెనిన్‌బాబు, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దర్శిలో ఘనంగా విశ్వబ్రాహ్మణ విద్యార్థుల ప్రతిభ పురస్కార మహోత్సవం





ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ, తెలంగాణ క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ కిరణ్ కుమార్

ఉన్నత చదువులతో విద్యా, రాజకీయ రంగాల్లో రాణించాలి: చైర్‌పర్సన్ పిలుపు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రకాశం జిల్లా దర్శి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం దర్శి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు అభినందన మరియు ప్రతిభ పురస్కార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ, తెలంగాణ క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ బ్రహ్మశ్రీ కమ్మరపల్లి కిరణ్ కుమార్ విచ్చేశారు. విద్యా, రాజకీయ రంగాల్లో ఎదగాలి: కమ్మరి పార్వతమ్మ ఈ సందర్భంగా ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. పది మరియు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విశ్వబ్రాహ్మణ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా ఉన్నత చదువులు అభ్యసించి విద్యాపరంగా, రాజకీయంగా సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కూడా ఇదే రీతిన ప్రోత్సాహం అందించాలని ఆమె కోరారు. ఘనంగా సత్కారం – ప్రముఖుల హాజరు. పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాలను అందజేసి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతాడక వీరాచారి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసఆచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఆర్. ఆంజనేయులు, బీజేపీ నాయకులు విశ్వనాథ ఆచారి, వినుకొండ నుంచి విచ్చేసిన చందలూరు శివ నాగేశ్వరరావు, స్టాంప్ రైటర్ కుందుర్తి హనుమంత ఆచారి, రామడుగు శివ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు, సంఘ పెద్దలు, వివిధ హోదాల్లో ఉన్న ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనం: నారా లోకేష్

విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ రద్దు కాలేదని ప్రభుత్వం స్పష్టీకరణ

పశ్చిమాసియా యుద్ధం కారణంగా నెలరోజులు ఆలస్యం

పాఠశాలలు తెరిచేనాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ

యూనిఫాం, బూట్లు, బ్యాగ్‌ల సరఫరాకు కొంత సమయం

వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్న మంత్రి నారా లోకేష్



పల్లె వెలుగు

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పూర్తిగా నిలిపివేసిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఈ ప్రచారం వందశాతం అవాస్తవమని, కిట్ల పంపిణీని ఆపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొన్ని అంతర్జాతీయ కారణాల వల్ల కిట్ల సరఫరాలో సుమారు నెల రోజుల జాప్యం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం నిజాయతీగా జాప్యం గురించి వెల్లడిస్తే, దానిని వక్రీకరించి అసలు కిట్లే ఇవ్వరంటూ వైసీపీ పార్టీ విష ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనమని విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ముడిసరుకుల ధరలు పెరగడం, రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో యూనిఫాం క్లాత్, బూట్లు, బ్యాగుల సరఫరా ఆలస్యమవుతోందని విద్యాశాఖ అధికారులు తెలిపినట్లు లోకేష్ వివరించారు. అయితే, జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ కచ్చితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన వస్తువులను కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేసేందుకు అధికారులు తయారీ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని లోకేష్ పేర్కొన్నారు.

# నంద్యాల పట్టణ గోల్డ్, సిల్వర్ షాపుల నిర్వాహకులతో

## పోలీస్ శాఖ ప్రత్యేక భద్రతా అవగాహన సమావేశం





**దుకాణాల్లో నాణ్యమైన సీసీటీవీ, అలారం వ్యవస్థలు తప్పనిసరి: ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ .**

**అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి.**

**వ్యాపారులకు పోలీసుల కీలక సూచనలు.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

రాష్ట్రవ్యాప్తంగా మరియు రెండు తెలుగు రాష్ట్రాలలో ఇటీవల గోల్డ్ షాపులపై జరుగుతున్న దొంగతనాలు, దోపిడీ ఘటనలను దృష్టిలో ఉంచుకొని, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల పట్టణ పరిధిలోని గోల్డ్, సిల్వర్ షాపుల నిర్వాహకులు, స్వర్ణకారులు మరియు సంబంధిత వ్యాపారులతో సిసిఎస్ పోలీస్ స్టేషన్ నందు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఐపీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఒక ప్రత్యేక భద్రతా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల ఒకటవ పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి మరియు నంద్యాల సిసిఎస్ సీఐ సురేష్ పాల్గొని, వ్యాపారులకు భద్రతపై పలు కీలక సూచనలు మరియు మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వ్యాపార సంస్థల భద్రత కోసం పోలీస్ శాఖ సూచించే ముందస్తు జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వ్యాపారుల అప్రమత్తత మరియు పోలీస్ శాఖతో సమన్వయం ద్వారానే దొంగతనాలు, దోపిడీ ఘటనలను సమర్థవంతంగా అరికట్టవచ్చని వారు స్పష్టం చేశారు. **పోలీస్ శాఖ జారీ చేసిన ముఖ్యమైన భద్రతా సూచనలు:** **24 గంటల**

**సీసీటీవీ నిఘా:** దుకాణం లోపల, బయట, ప్రవేశ ద్వారాలు మరియు నగలు నిల్వ చేసే ప్రాంతాల్లో 24 గంటలూ రికార్డయ్యేలా నాణ్యమైన సి సి టి వి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి వేళల్లో అక్రమ ప్రవేశాలను నిరోధించడానికి 'బర్గ్లర్ అలారం' వ్యవస్థలను అమర్చాలి. షట్టర్లు, లాకర్లకు డబుల్ లాక్ లేదా డిజిటల్ లాక్ విధానాన్ని ఉపయోగించాలి. అధిక విలువ కలిగిన బంగారం, వెండి వస్తువులను రాత్రి వేళల్లో సాధారణ ప్రదర్శనలో ఉంచకుండా సురక్షితమైన లాకర్లలో భద్రపరచాలి. దుకాణంలో పనిచేసే ఉద్యోగుల ఆధార్, ఫోన్ నంబర్, చిరునామా వంటి పూర్తి వివరాలను సేకరించి ధృవీకరించుకోవాలి. బయటి రాష్ట్రాల నుండి వచ్చిన అపరిచిత వ్యక్తులతో పెద్ద మొత్తంలో లావాదేవీలు చేసేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. షాపులు తెరిచేటప్పుడు మరియు మూసివేసే సమయాల్లో ఒంటరిగా ఉండకూడదు. వీలైనంత వరకు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉండటం శ్రేయస్కరం. నగల కొనుగోలు మరియు అమ్మకాలకు సంబంధించిన పూర్తి రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నిర్వహించాలి. దుకాణం చుట్టుపక్కల రాత్రి వేళల్లో సరిపడా లైటింగ్ (వెలుతురు) ఉండేలా చూసుకోవాలి. అలాగే కాలానుగుణంగా సీసీటీవీ, అలారాలు పనిచేస్తున్నాయో లేదో 'సెక్యూరిటీ ఆడిట్' చేసుకోవాలి. సోషల్ మీడియాలో గానీ, ఇతర బాహ్య ప్రదేశాలలో గానీ బంగారం నిల్వలు మరియు పెద్ద లావాదేవీల వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోవద్దు. దుకాణాల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గమనించినా లేదా రెక్కీ నిర్వహిస్తున్నట్లు అనిపించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్లకు లేదా డయల్ 112/100 కు సమాచారం అందించాలి. వ్యాపార సంఘాల ద్వారా పరస్పరం సమాచారాన్ని పంచుకుంటూ పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# డెడికేషన్ కమిటీ చైర్మన్ ను కలిసిన దూదేకుల సంక్షేమ సంఘం నాయకులు







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

స్థానిక సంస్థలలో దూదేకుల వారికి న్యాయం చేకూర్చాలని కోరుతూ దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ బాబన్ ఆధ్వర్యంలో డేడికేషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దస్తగిరి పర్ల నంద్యాల పట్టణ సెక్రెటరీ ఆదాం సాహెబ్ జిల్లా కోశాధికారి హుస్సేన్ అప్ప జిల్లా కమిటీ సభ్యులు డిజిటల్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై అధ్యయనం నిర్వహిస్తున్న సందర్భంగా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకుల నుంచి వినతులను స్వీకరించిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐఏఎస్ (రిటైర్డ్) ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా , డెడికేటెడ్ కమిషన్ కార్యదర్శి డి.సి.ఎస్. రాజు, జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి చింతామణి, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీతో అమెరికా విదేశాంగ మంత్రి సమావేశం



**పల్లె వెలుగు**

నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. సేవా తీర్థ్ లో సుమారు గంటకుపైగా వీరి సమావేశం కొనసాగింది. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో ఇరుదేశాల సహకారాన్ని మరింత పెంపొందించడంపై వారు చర్చించినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రధాని నరేంద్ర మోదీ తో సమావేశమయ్యారు. సేవా తీర్థ్ లో సుమారు గంటకుపైగా వీరి సమావేశం కొనసాగింది. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో ఇరుదేశాల సహకారాన్ని మరింత పెంపొందించడంపై వారు చర్చించినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. అదేవిధంగా వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్‌ను ముందుకు నడిపించే మార్గాలపైనా ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు. శనివారం ఉదయం అమెరికా నుంచి నేరుగా కోల్‌కతా చేరుకున్న రూబియో.. మదర్ థెరీసా స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీని సందర్శించారు. సతీమణి జీనెట్‌తో కలిసి అక్కడికి వెళ్లిన ఆయన థెరీసాకు నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవా తత్వాన్ని కొనియాడుతూ 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. భారత పర్యటనలో భాగంగా మే 26న ఢిల్లీలో జరగనున్న క్వాడ్ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశంలో రూబియో పాల్గొననున్నారు. ఈ కూటమిలో భారత్ సహా ఆస్ట్రేలియా, జపాన్, అమెరికా భాగస్వాములుగా ఉన్నాయి.

# యురేనియం అప్పగించాల్సిందే



ఇరాన్‌కు స్పష్టం చేసిన మార్కో రుబియో ఇరాన్ అణ్వాయుధం కలిగి ఉండటానికి ఎంతమాత్రం అంగీకరించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. తమకు యురేనియం అప్పగించాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ అణ్వాయుధం కలిగి ఉండటానికి ఎంతమాత్రం అంగీకరించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. తమకు యురేనియం అప్పగించాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. ఇండియా పర్యటనలో ఉన్న మార్కో రుబియో.. ఇరాన్‌తో యుద్ధం, శాంతి చర్చలపై న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఇరాన్‌తో చర్చల్లో పురోగతి ఉందని మార్కో రుబియో అన్నారు. త్వరలోనే ఇరాన్‌తో శాంతి చర్చలు కొలిక్కి వస్తాయని రూబియో ఆశాభావం వ్యక్తం చేశారు. శుద్ధి చేసిన యురేనియంను ఇరాన్ అప్పగించాల్సిందే అని స్పష్టం చేశారు. ప్రపంచంలో చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధి అందుబాటులో తెరిచే ఉంటుందని ఎలాంటి టోల్ ఉండదన్నారు. ఇరాన్ యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అద్భుతంగా డీల్ చేస్తున్నారని రూబియో ప్రశంసించారు. రిపబ్లిక్ నేతలు ఇలాంటి పరిస్థితిని ద్వైపాక్షిక విధానంలో పరిష్కరిస్తారని చెప్పారు. ద్వైపాక్షిక చర్చల ద్వారానే ఇరాన్ యుద్ధం లాంటి సమస్యల్ని పరిష్కరించేందుకు అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నిస్తున్నారని రుబియో వ్యాఖ్యానించారు. శాంతి మార్గం ద్వారా ఇరాన్ యుద్ధాన్ని ఆపేందుకు తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. చమురు మార్కెట్‌లో ఇరాన్‌ను ఎప్పుడూ ప్రపంచంలో లీడర్‌గా ఎదగనీయబోమని రుబియో వెల్లడించారు. అమెరికా ఎనర్జీ ఉత్పత్తులు ఇండియాకు ఉపయోగపడతాయని చెప్పారు. అంతకుముందు ఇరాన్‌తో యుద్ధం, తాజా పరిస్థితులపై ప్రధాని మోదీతో రుబియో చర్చించారు. మిడిల్ ఈస్ట్‌లో యుద్ధాన్ని ముగించాలని రుబియోకు మోదీ సూచించారు. ఇదే సమయంలో తాము అటు ఇరాన్, ఇటు ఇజ్రాయెల్ నేతలతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ప్రధాని చెప్పారు.

# భారత్‌ను చూసి సభ్యత నేర్చుకోండి



అమెరికా విదేశాంగ మంత్రికి ఇరాన్ సూచన నాలుగు రోజుల పర్యటన నిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్ కు చేరుకున్నారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి ఆయన భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ కార్యాలయం అమెరికా మంత్రికి చురకలు అంటిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి భారత్ కు చేరుకున్నారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి ఆయన భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ కార్యాలయం. అమెరికా మంత్రికి చురకలు అంటిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. భారతీయులలో సభ్యత కనిపిస్తుందని, వారి నుంచి కొంచెమైనా సభ్యతను అమెరికా నేర్చుకోవాలని సూచించింది. యుద్ధం ముగింపు చర్చలు కొనసాగుతున్న క్రమంలో అగ్రరాజ్యానికి చెందిన కొందరు నేతలు ఇరాన్‌తో ప్రవర్తిస్తున్న తీరు నేపథ్యంలో ఆ దేశ కాన్సులేట్ ఈ పోస్టు చేసింది. తన పర్యటనలో భాగంగా తొలుత కోల్‌కతా చేరుకున్న అమెరికా మంత్రి మార్కో రూబియో అక్కడ మదర్ థెరెసా స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీని సందర్శించారు. అనంతరం ఢిల్లీలోని 'సేవా తీర్థ్' లో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జైశంకర్‌తో ఆదివారం విస్తృత చర్చలు జరపనున్నారు. ఇరాన్ కాన్సులేట్ కార్యాలయం. అమెరికా మంత్రికి చురకలు అంటిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. భారతీయులలో సభ్యత కనిపిస్తుందని, వారి నుంచి కొంచెమైనా సభ్యతను అమెరికా నేర్చుకోవాలని సూచించింది. యుద్ధం ముగింపు చర్చలు కొనసాగుతున్న క్రమంలో అగ్రరాజ్యానికి చెందిన కొందరు నేతలు ఇరాన్‌తో ప్రవర్తిస్తున్న తీరు నేపథ్యంలో ఆ దేశ కాన్సులేట్ ఈ పోస్టు చేసింది. తన పర్యటనలో భాగంగా తొలుత కోల్‌కతా చేరుకున్న అమెరికా మంత్రి మార్కో రూబియో అక్కడ మదర్ థెరెసా స్థాపించిన మిషనరీఁఇరాన్ కాన్సులేట్ కార్యాలయం. అమెరికా మంత్రికి చురకలు అంటిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. భారతీయులలో సభ్యత కనిపిస్తుందని, వారి నుంచి కొంచెమైనా సభ్యతను అమెరికా నేర్చుకోవాలని సూచించింది. యుద్ధం ముగింపు చర్చలు కొనసాగుతున్న క్రమంలో అగ్రరాజ్యానికి చెందిన కొందరు నేతలు ఇరాన్‌తో ప్రవర్తిస్తున్న తీరు నేపథ్యంలో ఆ దేశ కాన్సులేట్ ఈ పోస్టు చేసింది. తన పర్యటనలో భాగంగా తొలుత కోల్‌కతా చేరుకున్న అమెరికా మంత్రి మార్కో రూబియో అక్కడ మదర్ థెరెసా స్థాపించిన మిషనరీఁఇరాన్ కాన్సులేట్ కార్యాలయం. అమెరికా మంత్రికి చురకలు అంటిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. భారతీయులలో సభ్యత కనిపిస్తుందని, వారి నుంచి కొంచెమైనా సభ్యతను అమెరికా నేర్చుకోవాలని సూచించింది.

# హరి మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది అతడు మా కుటుంబానికి మూల స్తంభం లాంటివాడు: నాగార్జున

పల్లె వెలుగు



నెల్లూరుకు చెందిన ప్రముఖ ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్ హరి గుజ్జలపూడి కన్నుమూత హైదరాబాద్‌లో గుండెపోటుతో ఆకస్మిక మరణం. హరి మృతిపై అక్కినేని నాగార్జున తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన. తెలుగు పరిశ్రమ ఒక మంచి వ్యక్తిని కోల్పోయిందని సంతాపం. ప్రముఖ ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్, డబ్బింగ్ చిత్రాల నిర్మాత హరి గుజ్జలపూడి (47) హఠాన్మరణం పట్ల టాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హరి మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన చెందారు. ఆయనతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ నాగార్జున భావోద్వేగభరిత సంతాప సందేశాన్ని విడుదల చేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన హరి గుజ్జలపూడి, తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వచ్చారు. ఇక్కడే ఆయనకు గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మరణించారు. పంపిణీదారుడిగా, నిర్మాతగా తెలుగు చిత్ర పరిశ్రమలో ఆయన సుపరిచితులు. హరి మృతి పట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా నాగార్జున స్పందిస్తూ, "గుజ్జలపూడి హరి కుమార్ మరణవార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి, బాధకు గురయ్యాను. ఆయనతో మాకు 25 ఏళ్లకు పైగా అనుబంధం ఉంది. అక్కినేని కుటుంబానికి ఆయన ఒక మూలస్తంభం లాంటి వారు. మా జీవితాల్లో ఆయన లేని లోటు పూడ్చలేనిది. తెలుగు సినీ పరిశ్రమ ఒక మంచి డిస్ట్రిబ్యూటర్‌ను, గొప్ప వ్యక్తిని కోల్పోయింది. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

# ప్రధాని మోదీతో రామ్మోహన్ నాయుడు కుటుంబం పనితీరుపై ప్రశంసలు



పల్లె వెలుగు -మే 24

ప్రధాని మోదీతో కుటుంబసమేతంగా భేటీ అయిన రామ్మోహన్ నాయుడు. పనితీరును మెచ్చుకుంటూ రామ్మోహన్ తల్లితో మాట్లాడిన ప్రధాని. 'అమ్మ పేరిట ఒక మొక్క' స్ఫూర్తితో ప్రధానికి మొక్క బహూకరణ. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవంపై ప్రధానితో చర్చ. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిన్న ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కుటుంబసమేతంగా భేటీ అయ్యారు. ప్రధాని అధికారిక నివాసంలో సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఈ భేటీ తమ కుటుంబానికి ఎంతో భావోద్వేగమైన, చిరస్మరణీయమైన ఘట్టమని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు పనితీరును ప్రధాని మోదీ ఆయన తల్లి విజయకుమారి వద్ద ప్రశంసించారు. "చాలా మంది నాయకుల పిల్లలు సరిగా పనిచేయలేకపోతున్నారు. మీరు మాత్రం మీ కుమారుణ్ని చూసి గర్వపడాలి. చిన్న వయసులో మంత్రిపదవి వచ్చినా కష్టపడి పనిచేస్తూ.. అందరి మెప్పు పొందుతున్నారు" అని ప్రధాని అన్నారు. ఈ భేటీలో రామ్మోహన్ నాయుడు ప్రధాని మోదీకి అరసవల్లి సూర్యనారాయణ స్వామి విగ్రహంతో పాటు, ప్రసిద్ధి చెందిన పొందూరు ఖద్దరును బహూకరించారు. ఆయన తల్లి విజయకుమారి 'ఏక్ పేడ్ మా కే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమం స్ఫూర్తితో ప్రధానికి ఒక మొక్కను అందజేశారు. అనంతరం, భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని, సీఎం చంద్రబాబు సందేశాన్ని ప్రధానికి రామ్మోహన్ తెలియజేశారు. దీనిపై తేదీలను పరిశీలించి తెలియజేస్తానని ప్రధాని హామీ ఇచ్చారు. ఈ సమావేశం అనంతరం రామ్మోహన్ నాయుడు 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు.చిన్న వయసులో మంత్రిపదవి వచ్చినా కష్టపడి పనిచేస్తూ.. అందరి మెప్పు పొందుతున్నారు" అని ప్రధాని అన్నారు. ఈ భేటీలో రామ్మోహన్ నాయుడు ప్రధాని మోదీకి అరసవల్లి సూర్యనారాయణ స్వామి విగ్రహంతో పాటు, ప్రసిద్ధి చెందిన పొందూరు ఖద్దరును బహూకరించారు. ఆయన తల్లి విజయకుమారి 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం స్ఫూర్తితో ప్రధానికి ఒక మొక్కను అందజేశారు. అనంతరం, భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని, సీఎం చంద్రబాబు సందేశాన్ని ప్రధానికి రామ్మోహన్ తెలియజేశారు. దీనిపై తేదీలను చిన్న వయసులో మంత్రిపదవి వచ్చినా కష్టపడి పనిచేస్తూ.. అందరి మెప్పు పొందుతున్నారు" అని ప్రధాని అన్నారు. ఈ భేటీలో రామ్మోహన్ నాయుడు ప్రధాని మోదీకి అరసవల్లి సూర్యనారాయణ స్వామి విగ్రహంతో పాటు, ప్రసిద్ధి చెందిన పొందూరు ఖద్దరును బహూకరించారు. ఆయన తల్లి విజయకుమారి 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం స్ఫూర్తితో ప్రధానికి ఒక మొక్కను అందజేశారు. అనంతరం, భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని, సీఎం చంద్రబాబు సందేశాన్ని ప్రధానికి రామ్మోహన్ తెలియజేశారు. దీనిపై తేదీలను ప్రధాని ఆప్యాయత, ఆయన వ్యక్తిత్వం తమ కుటుంబంలోని మూడు తరాల వారిని ఆకట్టుకుందని, ఇది తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు.

# 'కాక్రోచ్ జనతా పార్టీ'పై టీడీపీ స్పందన

'కాక్రోచ్ జనతా పార్టీ'పై స్పందించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

ఇది యువత నిరాశ, ఆకాంక్షలకు ప్రతిబింబం అని వ్యాఖ్య

ఈ ఉద్యమాన్ని పాలకులు సీరియస్‌గా తీసుకోవాలని సూచన

ఉద్యోగ కల్పనపై మోదీ, చంద్రబాబు దృష్టి సారించారని వెల్లడి

ఆన్‌లైన్‌లో యువత అప్రమత్తంగా ఉండాలని హితవు

పల్లె వెలుగు -మే 24




సోషల్ మీడియాలో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న వ్యంగ్యాస్త్ర ఉద్యమం 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ)పై టీడీపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉద్యమం యువతలో నెలకొన్న నిజమైన ఆకాంక్షలు, ముఖ్యంగా ఉద్యోగాల విషయంలో వారికున్న నిరాశకు అద్దం పడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. దీన్ని కేవలం హాస్యంగా కొట్టిపారేయకుండా, విధాన రూపకర్తలు తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశంగా ఆయన పేర్కొన్నారు. యువత అంచనాలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాల్సిన అవసరాన్ని ఈ పరిణామం సూచిస్తోందని పల్లా అన్నారు. ఉద్యోగాల కల్పన, ఆర్థికాభివృద్ధి, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు యువత భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని ఆయన ప్రశంసించారు. అదే సమయంలో, ఆన్‌లైన్ వేదికలపై జరిగే చర్చల విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని, బాహ్య శక్తులు ఈ పరిస్థితిని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షంగా, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందని పల్లా స్పష్టం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు సంబంధించినవిగా ప్రచారంలో ఉన్న కొన్ని వ్యాఖ్యల నేపథ్యంలో 'కాక్రోచ్ జనతా పార్టీ' అనే వ్యంగ్య ఉద్యమం సోషల్ మీడియాలో పుట్టుకొచ్చింది. కొందరు సోషల్ మీడియా యాక్టివిస్టులను ఉద్దేశించి ఆయన "బొద్దింకలు", "పరాన్నజీవులు" అని వ్యాఖ్యానించినట్లు వివాదం రేగింది. అయితే, ఆ వ్యాఖ్యలు నకిలీ న్యాయ పట్టాలు కలిగిన వారిని ఉద్దేశించినవని తర్వాత ఆయన స్పష్టత ఇచ్చారు. ఈ క్రమంలోనే, యువత ఈ పదాన్ని వ్యంగ్యంగా స్వీకరించి నిరుద్యోగం, పరీక్షల లీకులు, ఆర్థిక ఒత్తిళ్లు వంటి సమస్యలపై దృష్టి సారిస్తూ ఒక మోడల్ రాజకీయ పార్టీని సృష్టించారు. ఈ ఉద్యమం అనతికాలంలోనే ఆన్‌లైన్‌లో లక్షలాది మంది ఫాలోవర్లను సంపాదించుకోవడం గమనార్హం. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలను ఇన్ స్టాగ్రామ్ లో ఈ కాక్రోచ్ జనతా పార్టీ మించిపోవడం గమనార్హం.

# వైఎస్ కుటుంబానిది రక్త చరిత్ర -ఆ కుటుంబం ఓటమి ఆనాడే మొదలైంది: బీటెక్ రవి

వైఎస్ కుటుంబంలోని మరణాలన్నీ చంద్రబాబు హయాంలోనే జరిగాయన్న జగన్

జగన్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన బీటెక్ రవి

పల్లె వెలుగు -మే 24



1962లోనే పులివెందుల పీఎస్ లో రాజారెడ్డిపై రౌడీషీట్ ఉందని వెల్లడి. తమకు అడ్డు వచ్చిన వారిని వైఎస్ కుటుంబం దారుణంగా మట్టుపెట్టిందన్న రవి. జగన్ తన గత చరిత్ర తెలుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు వైసీపీ అధినేత జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి ఘాటుగా స్పందించారు. వైఎస్ కుటుంబంలో మరణాలన్నీ చంద్రబాబు హయాంలోనే జరిగాయన్న జగన్ ఆరోపణలను తిప్పికొడుతూ... ఆ కుటుంబానిది హత్యల చరిత్ర అంటూ పాత విషయాలను ఆధారాలతో సహా బయటపెట్టారు. వైఎస్ కుటుంబంలో ఓటమి చరిత్ర ఆనాడే మొదలైందని, 1968లో వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డి భార్య జయమ్మ పులివెందుల సర్పంచ్‌గా పోటీ చేసి, వార్డు మెంబర్‌గా ఉన్న కృష్ణమూర్తి చేతిలో ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అంతేకాదు, 1962లోనే పులివెందుల పోలీస్ స్టేషన్‌లో రాజారెడ్డిపై రౌడీషీట్ ఉందని ప్రస్తావించారు. రాజకీయంగా, వ్యాపారపరంగా తమకు అడ్డువచ్చిన వారిని వైఎస్ కుటుంబం దారుణంగా మట్టుబెట్టిందని బీటెక్ రవి తీవ్ర ఆరోపణలు చేశారు. నమ్మి పెట్టుబడి పెట్టిన వెంకటనరసయ్యను, అలాగే త్రివేణి స్టీల్స్ పెట్టి ఎదుగుతున్న వ్యక్తిని కూడా హత్య చేయించిన చరిత్ర వారిదేనని దుయ్యబట్టారు. మంగంపేట బెరైటీస్‌ను అక్రమంగా సొంతం చేసుకుని, ఆ ఆదాయంతోనే జగన్ కుటుంబం రాజకీయాల్లోకి ప్రవేశించిందన్నారు. రాజారెడ్డి చెబితేనే మురళీమోహన్‌రెడ్డిని గంగిరెడ్డి, బాబుల్‌రెడ్డిలు హత్య చేశారని, ఇలాంటి అరాచకాల వల్లే విధిలేని పరిస్థితుల్లో రాజారెడ్డి హత్య జరిగిందని వ్యాఖ్యానించారు. అబద్ధాలు, అరాచకాలే సూత్రాలుగా బతికే జగన్... వారి కుటుంబ గత చరిత్ర తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. జగన్ కుటుంబానికి వ్యతిరేకంగా వెళ్తే ఎంతటి ప్రజాదరణ కలిగిన నాయకుడినైనా బతకనిచ్చేవారు కాదని బీటెక్ రవి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మద్దెలచెరువు సూరితో జగన్ కుటుంబానికి స్నేహ సంబంధాలు ఉన్నాయన్న ఆయన... జైలులో ఉండి ప్లాన్ చేసి మరీ పరిటాల రవిని హత్య చేయించారని ఆరోపించారు. టీడీపీని విడిచిపెట్టి రాలేదనే ఏకైక కారణంతో పరిటాల రవిని పొట్టనపెట్టుకున్నారని, స్నహ సంబంధాలుఅంతకంటే ముందే ఆర్కే, ప్రభాకర్‌రెడ్డిలను కూడా చంపేసి ఆ తర్వాతే పరిటాల రవిని టార్గెట్ చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు తెలిసిన జగన్ క్రూరత్వం ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

# తిరుమలలో భక్తజన సంద్రం -శ్రీవారి దర్శనాల్లో సరికొత్త రికార్డు

వేసవి సెలవుల కారణంగా తిరుమలకు పోటెత్తిన భక్తులు

నిన్న ఒక్కరోజే రికార్డు స్థాయిలో 94,758 మందికి స్వామివారి దర్శనం

అభిషేక సేవ సమయంలోనూ భక్తులను దర్శనానికి అనుమతించిన టీటీడీ

పల్లె వెలుగు -మే 24



సర్వదర్శనం కోసం భక్తులు 24 గంటలకు పైగా వేచి ఉండాల్సిన పరిస్థితి. కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న అధికారులు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి క్షేత్రం భక్తులతో పోటెత్తుతోంది. వేసవి సెలవులు కావడంతో స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 94,758 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఈ మే నెలలో ఒకే రోజు దర్శనానికి వచ్చిన వారి సంఖ్య 90 వేలు దాటడం ఇది నాలుగోసారి కావడం విశేషం. సాధారణంగా శుక్రవారం రోజున స్వామివారికి అభిషేకం, ఇతర ప్రత్యేక పూజా కైంకర్యాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో భక్తుల దర్శనానికి కేటాయించే సమయం తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. శు క్రవారం ఉదయం జరిగే అభిషేక సేవ సమయంలో కూడా క్యూ లైన్లను నిలిపివేయకుండా సామాన్య భక్తులను దర్శనానికి అనుమతించింది. ఈ నిర్ణయం వల్ల అదనంగా దాదాపు 5,850 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగలిగారని, మొత్తం 17 గంటలకు పైగా దర్శన సమయం కేటాయించామని టీటీడీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 24 గంటల సమయం పడుతోంది. కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయి, క్యూ లైన్లు వెలుపలికి విస్తరించాయి. దీంతో, భక్తులు క్యూ లైన్లలోకి రావద్దని, రద్దీని నియంత్రించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. తీవ్రమైన ఎండలు ఉన్నప్పటికీ, వాటిని సైతం లెక్కచేయకుండా భక్తులు తిరుమలకు పోటెత్తడం గమనార్హం. భక్తుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించేందుకు టీటీడీ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ టెక్నాలజీని వినియోగిస్తోంది. దర్శించుకోగలిగారని, మొత్తం గంటలకు పైగా దర్శన సమయం కేటాయించామని టీటీడీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు గంటల సమయం పడుతోంది. కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయి, క్యూ లైన్లు వెలుపలికి విస్తరించాయి. దీంతో, భక్తులు క్యూ లైన్లలోకి రావద్దని, రద్దీని నియంత్రించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. దర్శించుకోగలిగారని, మొత్తం గంటలకు పైగా దర్శన సమయం కేటాయించామని టీటీడీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు గంటల సమయం పడుతోంది. కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయి, క్యూ లైన్లు వెలుపలికి విస్తరించాయి. దీంతో, భక్తులు క్యూ లైన్లలోకి రావద్దని, రద్దీని నియంత్రించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. దర్శించుకోగలిగారని, మొత్తం గంటలకు పైగా దర్శన సమయం కేటాయించామని టీటీడీ వర్గాలు దర్శనానికి దాదాపు గంటల సమయం పడుతోంది. కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయి, క్యూ లైన్లు వెలుపలికి విస్తరించాయి. దీంతో, భక్తులు క్యూ లైన్లలోకి రావద్దని, రద్దీని నియంత్రించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. నడక మార్గాలు, ఘాట్ రోడ్ల ద్వారా బస్సులు, ప్రైవేటు వాహనాల్లో వస్తున్న భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, కంపార్ట్‌మెంట్ల వద్ద రద్దీని నియంత్రించేందుకు చర్యలు చేపడుతున్నారు.

# ఏఐ సాయంతో వైద్యం 'సంజీవని' సేవలను ప్రత్యక్షంగా వీక్షించిన చంద్రబాబు

**చిత్తూరు జిల్లా యాదమరిలోని 'సంజీవని' పీహెచ్‌సీని సందర్శించిన సీఎం చంద్రబాబు.**

**పల్లె వెలుగు -మే 24**

రోగి నమోదు నుంచి మందుల పంపిణీ వరకు డిజిటల్ ప్రక్రియను పరిశీలన. ఏఐ ఆధారిత వైద్యం, వర్చువల్ కన్సల్టేషన్ విధానాలను ప్రత్యక్షంగా వీక్షించిన సీఎం. సాంకేతికతతో వైద్యులకు డాక్యుమెంటేషన్ భారం తగ్గి రోగులపై శ్రద్ధ పెరిగిందని వెల్లడి. కుప్పం, బెంగళూరు నిపుణులతో వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహణ. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యాధునిక సాంకేతికతతో వైద్య సేవలు అందించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం చిత్తూరు జిల్లాలో పర్యటించారు. యాదమరి మండలంలోని 'సంజీవని' ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆయన సందర్శించి, అక్కడ అందుతున్న డిజిటల్ వైద్య సేవల పనితీరును స్వయంగా సమీక్షించారు. టెక్నాలజీని అనుసంధానించి సామాన్యులకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారనే అంశాన్ని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా, ఒక రోగి పీహెచ్‌సీకి వచ్చినప్పటి నుంచి వైద్య పరీక్షలు చేయించుకుని, మందులు తీసుకుని వెళ్లేంత వరకు జరిగే పూర్తి ప్రక్రియను సీఎం చంద్రబాబు ప్రత్యక్షంగా వీక్షించారు. ముందుగా, పేషెంట్ కేర్ కోఆర్డినేటర్ (పీసీసీ) డెస్క్ వద్ద డిజిటల్ పద్ధతిలో రోగి వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు.



డిజిటల్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్, విజిట్ రికార్డుల జనరేషన్, రోగుల సేవల మ్యాపింగ్ వంటి అంశాలను అక్కడి సిబ్బంది సీఎంకు వివరించారు. అనంతరం పీహెచ్‌సీ డ్యాష్‌బోర్డును పరిశీలించి, రోజువారీగా నమోదవుతున్న మొత్తం రిజిస్ట్రేషన్లు, కన్సల్టేషన్ల వివరాలు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను ట్రాక్ చేస్తున్న విధానంపై అధికారులతో చర్చించారు. ఆ తర్వాత స్టాఫ్ నర్స్ స్టేషన్‌కు వెళ్లి, రోగుల బీపీ, ఎత్తు, బరువు, శరీర ఉష్ణోగ్రత, హార్ట్ బీట్, పల్స్ రేట్ వంటి కీలక వివరాలను డిజిటల్ పద్ధతిలో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఇక్కడి నుంచి అత్యంత కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అసిస్టెడ్ కన్సల్టేషన్ విధానాన్ని వీక్షించారు. మెడికల్ ఆఫీసర్ ఒక రోగి పాత ఆరోగ్య చరిత్రను సేకరించడం, నర్సులు నమోదు చేసిన వివరాలను తనిఖీ



చేయడం, ఏఐ సపోర్ట్‌తో వ్యాధి నిర్ధారణకు సహకారం తీసుకోవడం వంటివి లైవ్‌లో ప్రదర్శించారు. ఈ టెక్నాలజీ వల్ల డాక్యుమెంటేషన్ భారం గణనీయంగా తగ్గి, రోగులపై ఎక్కువ సమయం కేటాయించేందుకు వీలవుతుందని వైద్యులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆటోమేటెడ్ డాక్యుమెంటేషన్, డిజిటల్ ప్రిస్క్రిప్షన్ జనరేషన్ ప్రక్రియలను కూడా సీఎంకు చూపించారు. అనంతరం ఫార్మసీ విభాగాన్ని సందర్శించిన చంద్రబాబు, డిజిటల్ ప్రిస్క్రిప్షన్ ఆధారంగా రోగులకు వేగంగా మందులు పంపిణీ చేస్తున్న విధానాన్ని చూశారు. చివరిగా, పీహెచ్‌సీలోని వర్చువల్ రూమ్ నుంచి 'సంజీవని' ప్లాట్‌ఫామ్ ద్వారా కుప్పం ఏరియా ఆసుపత్రి, బెంగళూరులోని టాటాఎండీకి చెందిన నిపుణులైన వైద్యులతో వర్చువల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వైద్య అంతరాలను తగ్గించడంలో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందని సీఎం అభిప్రాయపడ్డారు. ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది పనితీరును అభినందించారు.

# లండన్ వెళ్లొచ్చినా సైకో తత్వం పోలేదు -అనగాని సత్యప్రసాద్

**రాజారెడ్డి రాజ్యాంగం, హత్యల చరిత్రను ప్రజలు మర్చిపోలేదన్న అనగాని**

**గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బాబాయ్ హత్య కేసులో నిందితులను కాపాడారని ఆరోపణ**

**తల్లినీ, చెల్లినీ తరిమేసిన వ్యక్తిత్వం ఆయనదని వ్యాఖ్య**

**పల్లె వెలుగు -మే 24**

"గొడ్డలి పార్టీ అధ్యక్షుడు" కొత్తగా తాను అమాయకుడినని, అహింసావాదినని మాట్లాడుతున్నారని, కానీ ఆయన చరిత్ర, ఆయన పూర్వీకుల చరిత్ర ఏమిటో ప్రపంచమంతటికీ తెలుసని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన చేసిన దారుణాలు, హత్యల గురించి రాయలసీమలో ఏ గడపను అడిగినా చెబుతారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం గురించి అడిగితే కతలు కథలుగా వివరిస్తారని, అలాంటి రాజారెడ్డి పోలికలు తనకు వచ్చాయని గర్వంగా చెప్పుకున్న వ్యక్తి గొడ్డలి పార్టీ అధ్యక్షుడు అని ఆయన విమర్శించారు. తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తన వ్యాపారానికి అడ్డొచ్చిన పరిటాల రవితో సహా ఎంతోమందిని హతమార్చిన చరిత్ర ఆయనదని అనగాని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలపై అరాచకాలు చేసి, హత్యలు చేసి వారిపై దొంగతనం కేసులు పెట్టించిన చరిత్ర వాళ్లదని దుయ్యబట్టారు. గత ఐదేళ్ల పాలనలో చంద్రయ్య లాంటి పార్టీ విధేయులను కూడా పార్టీ మారమని గొంతుకోసి చంపారని, అమర్‌నాథ్ గౌడ్, సుధాకర్ వంటి ఎందరో బలైపోయారని గుర్తుచేశారు. ఈ సైకో చేసిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు కళ్లారా చూశారని అన్నారు. కుటుంబ సభ్యుల విషయంలోనూ ఆయన వైఖరి దారుణంగా ఉందని అనగాని అన్నారు. ఆస్తి కోసం కన్నతల్లినీ, చెల్లినీ తరిమేసిన వ్యక్తిత్వం ఆయనదని, అందుకే ఆయన సోదరి సునీత ఆవేదన చెందుతున్నారని తెలిపారు. సొంత బాబాయ్ హత్య కేసులో సీబీఐ విచారణకు వస్తే, తన బంధువైన ఎంపీని కాపాడటం కోసం అధికారులపైనే దాడులు చేసి తరిమేశారని ఆరోపించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి బాబాయ్‌ని చంపిన వ్యక్తిని కనిపెట్టలేకపోయారా? అసలు ఎవరు చంపారో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని స్పష్టం చేశారు. డబ్బు కోసం ఎలాంటి నీచమైన పని అయినా చేసే చరిత్ర ఉన్న కుటుంబం వారిదని, సొంత నాయకులకే నమ్మకం లేకపోవడంతో పార్టీ 11 సీట్లకు పడిపోయిందని,



ఇప్పుడు ఆ 11 కూడా గెలిచే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. "నీకేమో ఊరికో ప్యాలెస్‌లు కట్టుకున్నావు. రాష్ట్రానికి రాజధాని వద్దా? 'మావిగన్' పేరు చెబితే చిన్నపిల్లలు కూడా నవ్వుతున్నారు. లండన్ వెళ్లి మందులు వేసుకున్నా నీ సైకో తత్వం, మెంటల్ పోయినట్లు లేదు" అని అనగాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రం సుభిక్షంగా ఉందని, పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయని, ఆస్తి కోసం కన్నతల్లినీ, చెల్లినీ తరిమేసిన వ్యక్తిత్వం ఆయనదని, అందుకే ఆయన సోదరి సునీత ఆవేదన చెందుతున్నారని తెలిపారు. సొంత బాబాయ్ హత్య కేసులో సీబీఐ విచారణకు వస్తే, తన బంధువైన ఎంపీని కాపాడటం కోసం అధికారులపైనే దాడులు చేసి తరిమేశారని ఆరోపించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి బాబాయ్‌ని చంపిన వ్యక్తిని కనిపెట్టలేకపోయారా? అసలు ఎవరు చంపారో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని స్పష్టం చేశారు. డబ్బు కోసం ఎలాంటి నీచమైన పని అయినా చేసే చరిత్ర ఉన్న కుటుంబం వారిదని, సొంత నాయకులకే నమ్మకం లేకపోవడంతో పార్టీ 11 సీట్లకు పడిపోయిందని, ఇప్పుడు ఆ 11 కూడా గెలిచే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. "నీకేమో ఊరికో ప్యాలెస్‌లు కట్టుకున్నావు. రాష్ట్రానికి రాజధాని వద్దా? 'మావిగన్' పేరు చెబితే చిన్నపిల్లలు కూడా నవ్వుతున్నారు. లండన్ వెళ్లి మందులు వేసుకున్నా నీ సైకో తత్వం, మెంటల్ పోయినట్లు లేదు" అని అనగాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రం సుభిక్షంగా ఉందని, పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉద్యోగాలు ఆస్తి కోసం కన్నతల్లినీ, చెల్లినీ తరిమేసిన వ్యక్తిత్వం ఆయనదని, అందుకే ఆయన సోదరి సునీత ఆవేదన చెందుతున్నారని తెలిపారు. సొంత బాబాయ్ హత్య కేసులో సీబీఐ విచారణకు వస్తే, తన బంధువైన ఎంపీని కాపాడటం కోసం అధికారులపైనే దాడులు చేసి తరిమేశారని ఆరోపించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి బాబాయ్‌ని చంపిన వ్యక్తిని కనిపెట్టలేకపోయారా అసలు ఎవరు చంపారో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని స్పష్టం చేశారు. డబ్బు కోసం ఎలాంటి నీచమైన పని అయినా చేసే చరిత్ర ఉన్న కుటుంబం వారిదని, సొంత నాయకులకే నమ్మకం లేకపోవడంతో పార్టీ 11 సీట్లకు పడిపోయిందని, ఇప్పుడు ఆ 11 కూడా గెలిచే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. "నీకేమో ఊరికో ప్యాలెస్‌లు కట్టుకున్నావు. రాష్ట్రానికి రాజధాని వద్దా? 'మావిగన్' పేరు చెబితే చిన్నపిల్లలు కూడా నవ్వుతున్నారు. లండన్ వెళ్లి మందులు వేసుకున్నా నీ సైకో తత్వం, మెంటల్ పోయినట్లు లేదు" అని అనగాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రం సుభిక్షంగా ఉందని, పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉద్యోగాలు ఆస్తి కోసం కన్నతల్లినీ, చెల్లినీ తరిమేసిన వ్యక్తిత్వం ఆయనదని, అందుకే ఆయన సోదరి సునీత ఆవేదన చెందుతున్నారని తెలిపారు. సొంత బాబాయ్ హత్య కేసులో సీబీఐ విచారణకు వస్తే, తన బంధువైన ఎంపీని కాపాడటం కోసం అధికారులపైనే దాడులు చేసి తరిమేశారని ఆరోపించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి బాబాయ్‌ని చంపిన వ్యక్తిని కనిపెట్టలేకపోయారా? అసలు ఎవరు చంపారో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని స్పష్టం చేశారు. డబ్బు కోసం ఎలాంటి నీచమైన పని అయినా చేసే చరిత్ర ఉన్న కుటుంబం వారిదని, సొంత నాయకులకే నమ్మకం లేకపోవడంతో పార్టీ 11 సీట్లకు పడిపోయిందని, ఇప్పుడు ఆ 11 కూడా గెలిచే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. "నీకేమో ఊరికో ప్యాలెస్‌లు కట్టుకున్నావు. రాష్ట్రానికి రాజధాని వద్దా? 'మావిగన్' పేరు చెబితే చిన్నపిల్లలు కూడా నవ్వుతున్నారు. లండన్ వెళ్లి మందులు వేసుకున్నా నీ సైకో తత్వం, మెంటల్ పోయినట్లు లేదు" అని అనగాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రం సుభిక్షంగా ఉందని, పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉద్యోగాలు ఆస్తి కోసం కన్నతల్లినీ, చెల్లినీ తరిమేసిన వ్యక్తిత్వం ఆయనదని, అందుకే ఆయన సోదరి సునీత ఆవేదన చెందుతున్నారని తెలిపారు. సొంత బాబాయ్ హత్య కేసులో సీబీఐ విచారణకు వస్తే, తన బంధువైన ఎంపీని కాపాడటం కోసం అధికారులపైనే దాడులు చేసి తరిమేశారని ఆరోపించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి బాబాయ్‌ని చంపిన వ్యక్తిని కనిపెట్టలేకపోయారా? అసలు ఎవరు చంపారో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని స్పష్టం చేశారు. గెలిచే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# అది ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే -వైసీపీపై చంద్రబాబు ఫైర్

**చిత్తూరు జిల్లా కండ్రిగలో సంజీవని సభ**

**వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన చంద్రబాబు**

**వివేకా హత్య నుంచి అభివృద్ధిపై వేటు వరకు ప్రస్తావన**

**సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం అంటూ వ్యాఖ్య**

**గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్ అని పిలుపు**



చిత్తూరు జిల్లా కండ్రిగలో జరిగిన సంజీవని ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 11 విషయాలు చెబుతానంటూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన 11 అరాచక, విధ్వంసకర ఘటనలను ఏకరువు పెట్టారు. ఈ నిర్వాకాల వల్లే వైసీపీని తాను 'గొడ్డలి పార్టీ' అని పిలుస్తున్నానని, ఆ పార్టీ ముమ్మాటికీ గొడ్డలి పార్టీనేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీలకు చోటులేదు... సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం... గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. 1. వివేకా హత్య, నాటకాలు – అంతిమ లబ్దిదారు ఎవరో ప్రతి ఒక్కరికీ తెలుసు. 2. కోడికత్తి డ్రామా... గులకరాయి డ్రామా... ప్రజలను మోసం చేసే ఎత్తుగడ. 3. దళిత డ్రైవర్ సుబ్రమణ్యం హత్య, డోర్ డెలివరీ– నిందితుడికి వైసీపీ అండదండలు. 4. మాస్క్ అడిగిన దళిత డాక్టర్ పై దాడి వేధించి ప్రాణాలు తీసిన వైసీపీ ప్రభుత్వం. 5. కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు ఆస్తి ఇవ్వకుండా తల్లికి, చెల్లికి అన్యాయం. 6. హిందూ దేవుళ్లపై అకృత్యాలు, అపవిత్ర కార్యక్రమాలు, కుట్రలు... తప్పుడు ప్రచారాలు. 7. పోలవరం, అమరావతి, పెట్టుబడులు, అభివృద్ధిపై గొడ్డలి పార్టీ వేటు. 8. నందం సుబ్బయ్య, చంద్రయ్య, జల్లయ్యల పీకలు కోసేంత రక్త దాహంతో వైసీపీ. 9. గంజాయి బ్యాచ్ లకు ప్రోత్సాహం...రప్పా రప్పా రంకెలు...జంతు రక్తంతో కటౌట్లకు అభిషేకాలు. 10. కారు కింద సొంత కార్యకర్త సింగయ్యను తొక్కించారు...కడపలో పెద్ద దస్తగిరిని చంపేశారు. 11. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుకు రోజుకో నాటకం. పాస్టర్లతో దాడి డ్రామాలు... అంటూ చంద్రబాబు పాయింట్ల వారీగా వివరించారు.

# చంద్రబాబుతో అపోలో ప్రీతారెడ్డి భేటీ -సీఎంపై ప్రశంసలు

**సీఎం అంకితభావం, ప్రజాసేవ స్ఫూర్తిదాయకమన్న ప్రీతారెడ్డి**

**మహిళల ఆరోగ్యం, యువత నైపుణ్యాలపై చర్చించినట్టు వెల్లడి**

**సమ్మిళిత వృద్ధిలో ఏపీ మోడల్‌గా నిలుస్తుందని ఆశాభావం**



**పల్లె వెలుగు -మే 24**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ ప్రీతారెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం ఆమె చంద్రబాబు నాయకత్వం, దార్శనికతపై ప్రశంసలు కురిపించారు. సమ్మిళిత అభివృద్ధి, ఆవిష్కరణల ఆధారిత వృద్ధి పట్ల సీఎంకు ఉన్న అంకితభావం తనను ఎంతగానో ఆకట్టుకుందని ఆమె పేర్కొన్నారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు ప్రీతారెడ్డి తెలిపారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యం, యువతకు నైపుణ్యాభివృద్ధి, నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలపై తాము చర్చించామని వివరించారు. చంద్రబాబు ప్రజాసేవ నిబద్ధత ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని కొనియాడారు. అభివృద్ధి ఫలాలు ప్రతి వర్గానికి అందాలనే చంద్రబాబు విశ్వాసం నేటి సమాజంలో చాలా కీలకమని ప్రీతారెడ్డి అభిప్రాయపడ్డారు. సమ్మిళిత, స్థిరమైన వృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఒక నమూనాగా ఎదిగేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ఒక పరివర్తనాత్మకమైన నూతన అధ్యాయం వైపు నడిపిస్తున్న చంద్రబాబుకు మరింత శక్తి, విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రీతారెడ్డి తన ప్రకటనలో తెలిపారు.

# జగన్ ఆ నింద నుంచి తప్పించుకునేందుకే శాంతి దూత ముసుగు ధరించాడు: సీఎం రమేష్

**పయ్యావుల కేశవ్ తో కలిసి సీఎం రమేష్ ప్రెస్ మీట్**

**మాజీ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు**

**శాంతిదూత ముసుగు వేసుకుని జగన్ కొత్త నాటకానికి తెరలేపారని వ్యాఖ్యలు**

**పల్లె వెలుగు -మే 24**



జగన్ తాత రాజారెడ్డిపై అధికారికంగా రౌడీ షీట్ ఉందని వెల్లడి. వివేకా హత్యపై ఓపెన్ పోల్ పెడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్. వైసీపీ అధినేత జగన్ ఒక నటుడు, క్రిమినల్ అని, ఇప్పుడు హఠాత్తుగా శాంతిదూత ముసుగు వేసుకుని ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం విజయవాడలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ ఒక నేరస్తుడు అనే నింద జనాల్లోకి బలంగా వెళ్లిందని, ఇప్పుడా నింద నుంచి తప్పించుకునేందుకే జగన్ ప్రెస్ మీట్లు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి మంచి పనులు చేస్తే క్రిమినల్ ముద్ర పోతుంది కానీ, ప్రెస్ మీట్లలో పచ్చి అబద్ధాలు చెబితే పోదని హితవు పలికారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ.. “కరడుగట్టిన నేరస్థులకు కూడా తట్టని కుట్రలు, కుతంత్రాలతో వైఎస్ కుటుంబం పులివెందులలో ఒక అరాచక సామ్రాజ్యాన్ని నిర్మించింది. జగన్ తాత రాజారెడ్డిపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పోలీస్ రికార్డుల్లో అధికారికంగా రౌడీ షీట్ నమోదైంది. ఒక కులాన్ని అడ్డం పెట్టుకుని దొంగతనాలు చేయించడం, ఒక మైనింగ్ యజమానిని దారుణంగా హత్య చేసి ఆ గనులను అక్రమంగా చేజిక్కించుకోవడం వంటి చర్యలతో రాజారెడ్డి డబ్బు కూడగట్టారు. పులివెందుల సమీపంలోని పార్నపల్లి గ్రామంలో ఆయన అరాచకాలకు నేటికీ సజీవ సాక్ష్యాలు ఉన్నాయి“ అని ఆరోపించారు. తన రాజకీయ లబ్ధి కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల మరణాలను జగన్ వేర్వేరుగా వాడుకుంటూ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సీఎం రమేష్ విమర్శించారు. “వివేకా హత్య కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేసి వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసింది. ఈ హత్య వెనుక జగన్ హస్తం ఉందా లేదా అనే అంశంపై రాష్ట్రంలో ఓపెన్ పోల్ నిర్వహించాలి. ఒకవేళ ఆ పోల్‌లో జగన్‌కు ఎలాంటి సంబంధం లేదని తేలితే నేను రాజకీయాల నుంచే శాశ్వతంగా తప్పుకుంటా“ అని సవాల్ విసిరారు. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాలపై పూర్తి అవగాహన వచ్చిందని, అందుకే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పుడు తాను చాలా మంచివాడినని చెప్పుకుంటూ జగన్ నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి మేధావులు కూడా పొంతన లేని వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో తమకున్న విశ్వసనీయతను పూర్తిగా డబ్బు కూడగట్టారు. పులివెందుల సమీపంలోని పార్నపల్లి గ్రామంలో ఆయన అరాచకాలకు నేటికీ సజీవ సాక్ష్యాలు ఉన్నాయి“ అని ఆరోపించారు. తన రాజకీయ లబ్ధి కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల మరణాలను జగన్ వేర్వేరుగా వాడుకుంటూ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సీఎం రమేష్ విమర్శించారు. “వివేకా హత్య కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేసి వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసింది. ఈ హత్య వెనుక జగన్ హస్తం ఉందా లేదా అనే అంశంపై రాష్ట్రంలో ఓపెన్ పోల్ నిర్వహించాలి. ఒకవేళ ఆ పోల్‌లో జగన్‌కు ఎలాంటి సంబంధం లేదని తేలితే నేను రాజకీయాల నుంచే శాశ్వతంగా తప్పుకుంటా“ అని సవాల్ విసిరారు. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాలపై పూర్తి అవగాహన వచ్చిందని, అందుకే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పుడు తాను చాలా మంచివాడినని చెప్పుకుంటూ జగన్ నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి మేధావులు కూడా పొంతన లేని వ్యాఖ్యలు చేస్తూ డబ్బు కూడగట్టారు. పులివెందుల సమీపంలోని పార్నపల్లి గ్రామంలో ఆయన అరాచకాలకు నేటికీ సజీవ సాక్ష్యాలు ఉన్నాయి“ అని ఆరోపించారు. తన రాజకీయ లబ్ధి కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల మరణాలను జగన్ వేర్వేరుగా వాడుకుంటూ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సీఎం రమేష్ విమర్శించారు. “వివేకా హత్య కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేసి వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసింది. ఈ హత్య వెనుక జగన్ హస్తం ఉందా లేదా అనే అంశంపై రాష్ట్రంలో ఓపెన్ పోల్ నిర్వహించాలి. ఒకవేళ ఆ పోల్‌లో జగన్‌కు ఎలాంటి సంబంధం లేదని తేలితే నేను రాజకీయాల నుంచే శాశ్వతంగా తప్పుకుంటా“ అని సవాల్ విసిరారు. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాలపై పూర్తి అవగాహన వచ్చిందని, అందుకే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పుడు తాను చాలా మంచివాడినని చెప్పుకుంటూ జగన్ నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి మేధావులు కూడా పొంతన లేని వ్యాఖ్యలు చేస్తూ డబ్బు కూడగట్టారు. పులివెందుల సమీపంలోని పార్నపల్లి గ్రామంలో ఆయన అరాచకాలకు నేటికీ సజీవ సాక్ష్యాలు ఉన్నాయి“ అని ఆరోపించారు. తన రాజకీయ లబ్ధి కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ వివేకానందరెడ్డిల మరణాలను జగన్ వేర్వేరుగా వాడుకుంటూ సెల్ఫ్ గోల్ వేసుకున్నారని సీఎం రమేష్ విమర్శించారు. “వివేకా హత్య కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేసి వైఎస్ భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసింది. ఈ హత్య వెనుక జగన్ హస్తం ఉందా లేదా అనే అంశంపై రాష్ట్రంలో ఓపెన్ పోల్ నిర్వహించాలి. ఒకవేళ ఆ పోల్‌లో జగన్‌కు ఎలాంటి సంబంధం లేదని తేలితే నేను రాజకీయాల నుంచే శాశ్వతంగా తప్పుకుంటా“ అని సవాల్ విసిరారు. ప్రజలకు జగన్ హత్యా రాజకీయాలపై పూర్తి అవగాహన వచ్చిందని, అందుకే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పుడు తాను చాలా మంచివాడినని చెప్పుకుంటూ జగన్ నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి మేధావులు కూడా పొంతన లేని వ్యాఖ్యలు చేస్తూ కోల్పోతున్నారని సీఎం రమేష్ విమర్శించారు.

# పర్యాటకుల భద్రతే లక్ష్యం ‘టూరిస్ట్ పోలీస్‘ వ్యవస్థపై పవన్ కల్యాణ్ కీలక ప్రకటన

**ఏపీలో ‘పర్యాటక పోలీసు‘ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదన -పర్యాటకులకు పూర్తి భద్రత కల్పించడమే లక్ష్యమన్న పవన్ కల్యాణ్**

**మంత్రివర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడి**

**గత ప్రభుత్వ హయాంలోనూ 20 చోట్ల టూరిస్ట్ పోలీస్ అవుట్‌పోస్టులు ప్రారంభం**

**పల్లె వెలుగు -మే 24**



‘అటవీశాఖ, పర్యాటకశాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు కలసి ఓ కమిటీగా ఏర్పడి రాష్ట్రంలో అద్భుతమైన సందర్శనీయ ప్రాంతాలు ఏమున్నాయో గుర్తించాలి. సుమారు 200 ప్రాంతాలను గుర్తిస్తూ, అక్కడున్న సౌకర్యాలు, సదుపాయాలు గురించి పూర్తి వివరాలు సేకరించండి. దీనిపై అయిదు రోజుల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వండి. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల సందర్శన కోసం వచ్చే పర్యాటకుల భద్రత అనేది చాలా ముఖ్యం. ఇతర దేశాలు, రాష్ట్రాలు, జిల్లాలను దాటి కొత్త ప్రదేశాలను చూసేందుకు రాష్ట్రంలోకి వచ్చే వారికి పూర్తి భద్రత కల్పించేందుకు ‘పర్యాటక పోలీసు’ అనే కొత్త విధానంపై క్యాబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకుందాం’ అని పవన్ కల్యాణ్ చెప్పారు. అటవీశాఖతో పర్యాటక శాఖ సమన్వయం చేసుకుంటే ఎకో టూరిజం అభివృద్ధికి రాష్ట్రంలో మంచి అవకాశాలున్నాయన్నారు. అద్భుతమైన అనుభూతి పర్యాటకులకు సొంతం అయితే, వారు పదిమందికి చెబుతారు. ఫలితంగా రాష్ట్రం పర్యాటకానికి స్వర్గంగా మారుతుందని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో అటవీశాఖ, పర్యాటక శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో పవన్ కల్యాణ్ ఎకో టూరిజం అభివృద్ధి అవకాశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ మాట్లాడుతూ “పర్యాటక ప్రాంతాలతోపాటు దేవాలయాలను దర్శించే నిమిత్తం వచ్చే భక్తులకు భద్రతను కల్పించేలా పని చేయాలన్నదే నా ఆకాంక్ష. దీనివల్ల రాష్ట్రంలో 50 వేల మంది యువతకు ఉపాధి లభించడంతో పాటు, పూర్తి భద్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుంది. దేవాదాయ శాఖను సమన్వయం చేసుకొని పర్యాటక, ఆధ్యాత్మిక యాత్రలకు వచ్చే వారికి తగిన భద్రతనిచ్చేలా కార్యాచరణ రూపొందిద్దాం. కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకొని పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలి. గ్రామాలకు పర్యాటక శోభ తీసుకురావాలి రాష్ట్రంలో విశిష్టతలు, ప్రత్యేకతలున్న గ్రామాలు చాలా ఉన్నాయి. అయితే వాటిని చూసేందుకు పర్యాటకులు వెళితే అక్కడ సదుపాయాలు లేకపోవడం నిరాసక్తత కలిగిస్తోంది. దీంతో చాలామంది ఆసక్తి చూపించడం లేదు. పంచాయతీరాజ్ అధికారులు దీనిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించండి. ఈశాన్య రాష్ట్రాలకు పర్యటనకు వెళితే వారు ఇళ్లలోనే తగిన సదుపాయాలు కల్పిస్తారు. అతిథిని దేవుడిలా చూసుకుంటారు. అలాంటి విధానం రాష్ట్రంలోని గ్రామాల్లో తీసుకురావాలి. పైలెట్ ప్రాజెక్టులుగా కొన్ని ప్రాంతాలను ఎంచుకొని పర్యాటకం అభివృద్ధి చేయండి. ఇది అమలు అయితే గ్రామాల ముఖచిత్రం మారుతుంది. ఆర్థికంగానూ బలోపేతం అవుతాయి. ఎకో టూరిజాన్ని మరింత అభివృద్ధి చేసి, పర్యాటకుల సంఖ్యను పెంచాలి. కర్నూలు జిల్లా కృష్ణ జింకలకు అత్యంత ప్రసిద్ధి. అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటకులు వీక్షించేలా అభివృద్ధి చేయాలి. నల్లమలలో ఉన్న బైర్లూటి, నెల్లూరు జిల్లాలో ఫ్లెమింగో పక్షుల విడిది కేంద్రాలుడ ఇలా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేకతలు గుర్తించి, దానికి అనుగుణంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలి. ఎకో టూరిజాన్ని మరింత అభివృద్ధి చేసి, పర్యాటకుల సంఖ్యను పెంచాలి. కర్నూలు జిల్లా కృష్ణ జింకలకు అత్యంత ప్రసిద్ధి. అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటకులు వీక్షించేలా అభివృద్ధి చేయాలి. నల్లమలలో ఉన్న బైర్లూటి, నెల్లూరు జిల్లాలో ఫ్లెమింగో పక్షుల విడిది కేంద్రాలుడ ఇలా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేకతలు గుర్తించి, దానికి అనుగుణంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలి. క్షేత్ర స్థాయికి వెళ్లండి అటవీ, పర్యాటక, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయండి. ఎకో టూరిజంలో చూడాల్సిన ప్రదేశాలు, దానికి తగిన రూట్ మ్యాప్ తో పాటు అక్కడున్న వసతులు, సౌకర్యాలపై ప్రత్యేకమైన యాప్ రూపొందించండి. గుర్తించిన 200 దర్శనీయ ప్రాంతాలను టూరిజం సర్క్యూట్ గా తీసుకొచ్చి, పర్యాటక సంస్థలు ఇచ్చే టూరిజం ప్యాకేజీలు గుర్తించేలా తయారు చేయాలి. ప్రకృతికి, వన్య ప్రాణులకు ఇబ్బంది కలగకుండా ఎకో టూరిజం ప్రాంతాలను తయారు చేయాలి. సందర్శనీయ అవకాశాలు ముందుగా గుర్తించాలి. అక్కడ పరిస్థితులను సమీక్షించుకొని, అవసరం అయిన సౌకర్యాలను కల్పించాలి. దీనిపై అన్నీ పరిశీలించిన తర్వాత అటవీ, పర్యాటక శాఖలు ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై జూన్ 10వ తేదీలోపు వీటిపై ఎంఓయూ చేసుకోవాలి. రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రాంతాలను గుర్తించి, దేవదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి గారితో మాట్లాడి, పర్యాటకశాఖ మరియు దేవదాయశాఖ సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలి. గతంలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజంపై ఇచ్చిన సూచనల ప్రకారం.. భక్తులు దైవదర్శనంతోపాటు సమీపంలోని ప్రకృతి ప్రాంతాలను కలిపి కాంబో టూరిజం ప్యాకేజీలు డిజైన్ చేయాలి’ అని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సమావేశంలో టూరిజం అధికారులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మహానాడు పండుగలా జరపాలి

**అందరం కలిసికట్టుగా పనిచేయాలి: మంత్రి నారా లోకేశ్**



**పల్లె వెలుగు -మే 24**

ఈ నెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు. క్లస్టర్ల స్థాయిలో వర్చువల్‌గా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహణ. ‘స్త్రీ శక్తి మహానాడు‘ థీమ్‌తో కార్యక్రమాలు. పార్టీ శ్రేణులను ఏకం చేసి, స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని లోకేశ్ పిలుపు. మహానాడు విజయవంతానికి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం. తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడును ఈసారి క్లస్టర్ల స్థాయిలో ఒక పండుగ వాతావరణంలో, కలిసికట్టుగా విజయవంతం చేయాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. హైబ్రిడ్ విధానంలో ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న మహానాడు సన్నాహకాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,875 క్లస్టర్ ఇంఛార్జ్‌లతో ఆయన ఆన్‌లైన్ ద్వారా సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈసారి మహానాడును ‘స్త్రీ శక్తి మహానాడు‘ అనే థీమ్‌తో నిర్వహిస్తున్నామని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహణ. వాస్తవానికి ఈసారి మహానాడును నెల్లూరులో అత్యంత ఘనంగా మూడు రోజుల పాటు నిర్వహించాలని పార్టీ భావించింది. అయితే, అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా ఇంధన పొదుపు చర్యలు చేపట్టాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునకు స్పందించి, ఈసారి హైబ్రిడ్ విధానంలో మహానాడును రెండ్రోజులు నిర్వహించాలని నిర్ణయించినట్లు లోకేశ్ వివరించారు. దీని ప్రకారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే ప్రధాన కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ కేంద్రాల్లో వర్చువల్‌గా మహానాడు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి క్లస్టర్ కేంద్రంలో ఎల్‌ఈడీ టీవీ, స్పీకర్లు వంటి సాంకేతిక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం ఈ మహానాడును క్లస్టర్ వ్యవస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఒక మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని లోకేశ్ అన్నారు. “క్లస్టర్ ఇంఛార్జ్‌లకు ఎక్కువ బాధ్యత ఇవ్వాలన్నది పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశం. ఈ వ్యవస్థ ద్వారానే మనం ముందుకు వెళ్లాలి“ అని ఆయన పేర్కొన్నారు. క్లస్టర్ పరిధిలోని కుటుంబ సాధికార సారథి (కేఎస్‌ఎస్) నుంచి బూత్ ఇంఛార్జ్‌లు, గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల సభ్యుల వరకు అందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు. హాజరును ‘మై టీడీపీ‘ యాప్ ద్వారా నమోదు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో, త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని లోకేశ్ గుర్తుచేశారు. ఇందుకు మహానాడును ఒక వేదికగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీలో వ్యక్తులు శాశ్వతం కాదని, వ్యవస్థే శాశ్వతమని, ఆ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకే క్లస్టర్ ఇంఛార్జ్‌లకు అవకాశం కల్పించామని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి పనితీరును ‘మై టీడీపీ‘ యాప్ ద్వారా గుర్తిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లతో సమన్వయం చేసుకుంటూ, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి మహానాడును చారిత్రాత్మక విజయంగా నిలపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు, జోనల్ కోఆర్డినేటర్లు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# తిరుమలలో భక్తజన సంద్రం

**శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటలు**

**పల్లె వెలుగు -మే 24**



బుధవారం 7 గంటల పాటు సర్వదర్శనం క్యూలైన్ తాత్కాలికంగా నిలిపివేత స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ముగుస్తుండటంతో పెరిగిన రద్దీ. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.94 కోట్లు. తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. విద్యాసంస్థలకు వేసవి సెలవులు ముగింపు దశకు చేరుకోవడం, పరీక్షల ఫలితాలు వెలువడటంతో మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో తిరుమల గిరులు భక్తజన సంద్రంగా మారాయి. రద్దీ అనూహ్యంగా పెరగడంతో శ్రీవారి సర్వదర్శనానికి ఏకంగా 30 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. నిన్న మధ్యాహ్నం భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరగడంతో, టీటీడీ అధికారులు మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 8 గంటల వరకు సర్వదర్శనం క్యూలైన్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. తిరిగి రాత్రి 8 గంటలకు భక్తులను క్యూలైన్లలోకి అనుమతించారు. ఈరోజు ఉదయం నాటికి వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు ఆక్టోపస్ భవనం వరకు బారులు తీరాయి.ప్రస్తుతం సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు దర్శనానికి 30 గంటలు, టోకెన్లు ఉన్నవారికి 6 నుంచి 7 గంటల సమయం పడుతుందని టీటీడీ తెలిపింది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 4 నుంచి 5 గంటల సమయం పడుతోంది. బుధవారం ఒక్కరోజే 86,315 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, 44,107 మంది తలనీలాలు సమర్పించారు. హుండీ ఆదాయం రూ.3.94 కోట్లుగా నమోదైంది.

# ఐదేళ్లు గాజులు తొడుక్కుని కూర్చున్నారా

## -జగన్‌పై సోమిరెడ్డి ఫైర్

**వైఎస్ మృతిపై జగన్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్న సోమిరెడ్డి -సీఎంగా ఐదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు విచారణ జరపలేదని ప్రశ్న -కాంగ్రెస్ హయాంలోనే సీబీఐ దాన్ని ప్రమాదంగా తేల్చిందన్న సోమిరెడ్డి**



**పల్లె వెలుగు -మే 24**

జగన్ మాటలు విని వైసీపీ నేతలే నవ్వుకుంటున్నారని వ్యాఖ్య. చంద్రబాబుకు ఎలాంటి ఫ్యాక్షన్ చరిత్ర లేదని స్పష్టీకరణ. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంపై 17 ఏళ్ల తర్వాత జగన్ ఇప్పుడు చంద్రబాబుపై అనుమానాలు వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ అనుమానాలు నివృత్తి చేసుకోకుండా జగన్ గాజులు తొడుక్కుని కూర్చున్నారా? అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. "వైఎస్ చనిపోయినప్పుడు కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయి. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబుపై ఇప్పుడు ఆరోపణలు చేయడం హాస్యాస్పదం. నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే సీబీఐ విచారణకు ఆదేశిస్తే, అది ప్రమాదమని స్పష్టంగా తేల్చింది. అప్పుడు నోరు మెదపని జగన్, ఇప్పుడు ఈ వ్యాఖ్యలు చేయడం చూసి సొంత పార్టీ నేతలే నవ్వుకుంటున్నారు," అని అన్నారు. కడపకు చెందిన పార్థసారథి రెడ్డి మీడియా సాక్షిగా వైఎస్ కుటుంబం చేసిన ఘోరాలను ఏకరువు పెట్టారని, ఆ కుటుంబ నేరాలకు ఆయనే ప్రథమ సాక్షి అని సోమిరెడ్డి పేర్కొన్నారు. "చంద్రబాబుకు ఎలాంటి ఫ్యాక్షన్ నేపథ్యం కానీ, నేర చరిత్ర కానీ లేవు. ఈ విషయాన్ని జగన్ గుర్తుపెట్టుకోవాలి," అని సోమిరెడ్డి హితవు పలికారు. సొంత చిన్నాన్న వివేకానందరెడ్డి హత్య కేసులో దోషులను పట్టుకోలేని జగన్, ఇప్పుడు వైఎస్ మృతిపై మాట్లాడటం వింతగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.

# రాయలసీమలో మెగా సోలార్ ప్రాజెక్టు ప్రారంభం

## -సీఎం చంద్రబాబు స్పందన

**రాయలసీమలో 600 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రి నారా లోకేష్**

**సోషల్ మీడియా వేదికగా స్పందించిన సీఎం చంద్రబాబు**

**రూ.3000 కోట్ల పెట్టుబడితో 11 నెలల్లోనే నిర్మాణం పూర్తి**

**పల్లె వెలుగు -మే 24**



పరిశుభ్ర ఇంధన రంగంలో ఏపీ ముందు వరుసలో ఉందని వెల్లడి. రికార్డు సమయంలో ప్రాజెక్ట్ పూర్తి చేసిన ఎస్ఏఈఎల్ బృందానికి అభినందనలు. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం, కొండాపురం మండలం టి.కొండూరు గ్రామంలో రూ.3,000 కోట్లతో నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును ఏపీ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. దీనిపై సీఎం చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రికార్డు సమయంలో ప్రాజెక్టు పూర్తయిందని తెలిపారు. "వ్యాపార నిర్వహణ వేగం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్), కార్యనిర్వహణ వేగం (స్పీడ్ ఆఫ్ ఎగ్జిక్యూషన్) రెండూ కలిసిన ప్రదేశం ఆంధ్రప్రదేశ్ అని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. ఈ రోజు, రాయలసీమలో ఎస్ఏఈఎల్ సంస్థ నిర్మించిన 600 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టును మన ప్రజలకు అంకితం చేశాం. రూ.3,000 కోట్ల పెట్టుబడితో కేవలం 11 నెలల రికార్డు సమయంలో ఈ చరిత్రాత్మక ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. సుస్థిర భవిష్యత్తు పట్ల మాకున్న తిరుగులేని నిబద్ధతకు ఇది నిదర్శనం. ఇంధన ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెడుతున్న ఇలాంటి ప్రాజెక్టులు మాకు ఎంతో గర్వకారణం. ఈ ప్రాజెక్టును ఇంత తక్కువ సమయంలో పూర్తి చేసిన ఎస్ఏఈఎల్ ఇండియా బృందానికి అగ్రగామిగా నిలబెడుతున్న ఇలాంటి ప్రాజెక్టులు మాకు ఎంతో గర్వకారణం. ఈ ప్రాజెక్టును ఇంత తక్కువ సమయంలో పూర్తి చేసిన ఎస్ఏఈఎల్ ఇండియా బృందానికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్టు ద్వారా మన ప్రజలకు ఉద్యోగాలు, అభివృద్ధి, కొత్త అవకాశాల రూపంలో గణనీయమైన ప్రయోజనాలు చేకూరుస్తాయని నేను మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# వచ్చే నెలలో చంద్రబాబు, లోకేష్ సింగపూర్ పర్యటన

**మూడు రోజుల పాటు సింగపూర్ లో చంద్రబాబు, లోకేష్ పర్యటన**

**జూన్ 14 నుంచి 16 వరకు పర్యటన**

**వరల్డ్ సిటీస్ సమ్మిట్‌కు హాజరు**

**పల్లె వెలుగు -మే 24**



ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే పర్యటన లక్ష్యం. పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్న నేతలు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వచ్చే నెలలో సింగపూర్‌లో పర్యటించనున్నారు. సింగపూర్ ప్రభుత్వం ఆహ్వానం మేరకు జూన్ 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ పర్యటన జరగనుంది. సింగపూర్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో చంద్రబాబు, లోకేష్ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడంపై దృష్టి సారించనున్నారు. ఇందులో భాగంగా పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపార దిగ్గజాలతో వారు సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వారికి వివరించనున్నారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి, మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన కొందరు సీనియర్ అధికారులు కూడా పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలక పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# అగ్ని గుండంలా ఆంధ్రప్రదేశ్

## -సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

**పల్లె వెలుగు -మే 24**



రాష్ట్రంలో ఎండల తీవ్రత, వడగాల్పులపై సీఎం చంద్రబాబు సమీక్ష. చలివేంద్రాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశం. తీవ్ర ఉష్ణోగ్రతలున్న ప్రాంతాల్లో స్థానికంగా సెలవులు ప్రకటించాలని సూచన. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని స్పష్టం. ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం. రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పుల తీవ్రత దృష్ట్యా ఏపీలోని కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో, చేపట్టాల్సిన సన్నద్ధత చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. హీట్‌వేవ్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన చోట్ల టెంట్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వీటి ద్వారా ప్రజలకు చల్లని నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండల తీవ్రత అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించే విషయాన్ని పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎండల తీవ్రత, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని నిర్దేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య, పురపాలక, పంచాయితీరాజ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జగన్ ప్రవర్తన చూస్తుంటే 'అపరిచితుడు' గుర్తుకొస్తున్నాడు -అచ్చెన్నాయుడు

**పల్లె వెలుగు -మే 24**



తమ కుటుంబంలో జరిగిన మరణాలన్నీ చంద్రబాబు హయాంలోనే జరిగాయన్న అచ్చెన్నాయుడు. వైఎస్ మరణం వెనుక రిలయన్స్ ఉందని చెప్పినవారు ఇప్పుడు చంద్రబాబుపై పడుతున్నారని మండిపాటు. అధికారంలో ఉన్న కాలంలో వివేకా హంతకులను ఎందుకు పట్టుకోలేకపోయారని ప్రశ్న. వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు తనదైన శైలిలో తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైఎస్ కుటుంబంలో జరిగిన మరణాలన్నీ టీడీపీ, చంద్రబాబు హయాంలోనే జరిగాయంటూ జగన్ చేసిన ఆరోపణలను కొట్టిపారేసిన ఆయన.. జగన్ ప్రవర్తన చూస్తుంటే 'అపరిచితుడు' సినిమా పాత్ర గుర్తుకొస్తోందని ఎద్దేవా చేశారు. జగన్ తాత రాజారెడ్డిని ఎందుకు హత్య చేశారో, ఆనాటి వైఎస్ కుటుంబ అరాచకాలను బాధితుడు పార్థసారథిరెడ్డి స్వయంగా వివరించారని అచ్చెన్న గుర్తుచేశారు. రాజారెడ్డి హత్య కేసులో ఉన్న వ్యక్తి ఇవాళ వైసీపీలోనే కొనసాగుతుండటం జగన్ ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు. ఇక అసెంబ్లీలో చంద్రబాబు మాట్లాడిన రెండు రోజులకే వైఎస్సార్ హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారంటూ జగన్ చేస్తున్న ప్రచారం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. ఆనాడు తిరుమల వేంకటేశ్వర స్వామికి కీడు తలపెడితే మంచి జరగదని మాత్రమే చంద్రబాబు అన్నారని, గతంలో వైఎస్సార్ మరణం వెనుక 'రిలయన్స్' ఉందన్న వారే ఇప్పుడు చంద్రబాబుపై పడుతున్నారని ధ్వజమెత్తారు. అలాగే బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి మరణాన్ని మొదట గుండెపోటు అని నమ్మించి, ఆపై గొడ్డలితో నరికి చంపిన చరిత్ర వారిదేనని.. అందుకే వైసీపీని 'గొడ్డలి పార్టీ' అని పిలుస్తున్నామని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారంలో ఉండి కూడా వివేకా హంతకులను ఎందుకు పట్టుకోలేకపోయారో జగన్ సమాధానం చెప్పాలని అచ్చెన్నాయుడు నిలదీశారు.

# వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు షాక్

## -బెయిల్ పిటిషన్ కొట్టివేత


**పల్లె వెలుగు -మే 24**



డ్రైవర్ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అనంతబాబు బెయిల్ పిటిషన్ కొట్టివేసిన రాజమండ్రి స్పెషల్ కోర్టు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న అనంతబాబు. డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు రాజమండ్రి స్పెషల్ కోర్టులో తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. సాక్షులను బెదిరించిన కేసులో తనకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం పూర్తిగా కొట్టివేసింది. తనకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపేస్తానంటూ ఈ కేసులోని నలుగురు కీలక సాక్షులను అనంతబాబు బెదిరించినట్లు బాధితులు సర్పవరం పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ఏప్రిల్ 24న ఆయన్ను అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.మరోవైపు, డ్రైవర్ సుబ్రమణ్యం హత్యకేసులో సాక్షుల విచారణ కోర్టులో వేగంగా సాగుతోంది. కీలక సాక్షులైన మణికంఠ, చూసిన వివరాలను జడ్జికి వివరించగా, కోర్టు వారి వాంగ్మూలాలను రికార్డు చేసింది. ఈ నెల 26వ తేదీ వరకు మిగిలిన సాక్షుల విచారణ కొనసాగనుండగా.. సును నమోదు చేసిన పోలీసులు ఏప్రిల్ 24న ఆయన్ను అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.మరోవైపు, డ్రైవర్ సుబ్రమణ్యం హత్యకేసులో సాక్షుల విచారణ ఆ తర్వాత ఎమ్మెల్సీ అనంతబాబును కూడా కోర్టు విచారించే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ హత్యకేసులో ఆయన బెయిల్‌ను కోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే.

# జస్టిస్ లావు నాగేశ్వరరావుకు అరుదైన అంతర్జాతీయ గౌరవం

**పల్లె వెలుగు -మే 24**



లండన్‌లోని ఇన్నర్ టెంపుల్ గౌరవ బెంచర్‌గా జస్టిస్ లావు నాగేశ్వరరావు ఎన్నిక. భారత న్యాయ రంగానికి, ప్రజా సేవకు చేసిన సేవలకు గుర్తింపు. సుప్రీంకోర్టుకు నేరుగా బార్ నుంచి ఎంపికైన ఏడో న్యాయవాదిగా రికార్డ్/ గుంటూరు జిల్లాలో న్యాయవిద్యను అభ్యసించిన జస్టిస్ నాగేశ్వరరావు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలుగువారైన జస్టిస్ లావు నాగేశ్వరరావుకు అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. లండన్‌లోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'హానరబుల్ సొసైటీ ఆఫ్ ది ఇన్నర్ టెంపుల్' సంస్థ, 2024 సంవత్సరానికి గాను ఆయనను గౌరవ బెంచర్‌గా ఎంపిక చేసింది. భారత న్యాయవ్యవస్థకు, ముఖ్యంగా తెలుగు వారికి ఇది గర్వకారణం. ఇంగ్లండ్, వేల్స్‌లో బారిస్టర్లకు శిక్షణ ఇచ్చి, వారిని నియంత్రించే నాలుగు చారిత్రక 'ఇన్స్ ఆఫ్ కోర్ట్'లలో ఇన్నర్ టెంపుల్ ఒకటి. దాదాపు 600 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సంస్థ న్యాయ రంగానికి, ప్రజా సేవకు విశేష కృషి చేసిన ప్రపంచవ్యాప్త న్యాయమూర్తులు, న్యాయవాదులు, రాజనీతిజ్ఞులను గౌరవ బెంచర్లుగా ఎంపిక చేస్తుంది. ఈ అరుదైన అవకాశం ఇప్పుడు జస్టిస్ నాగేశ్వరరావుకు దక్కింది.

# రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్

**భాస్కర్ అవార్డు గ్యారంటీ: నారా లోకేష్**

**తల్లిని, చెల్లిని తరిమేసి బాబాయిని లేపేసిన వ్యక్తి జగన్ అంటూ లోకేష్ ఫైర్**

**రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి అని తీవ్ర విమర్శ**

**2029లోపు కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తామని హామీ**

**పల్లె వెలుగు -మే 24**



కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ ఫేక్ ఖాతాలతో కుట్ర. గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉంటూ సంక్షేమ, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు. ఇవాళ జగన్ ప్రెస్ మీట్ చూశాక ఆయనకు 'చీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు' ఇవ్వొచ్చనిపించిందని, ఆయన అద్భుత నటనకు 'భాస్కర్ అవార్డు' గ్యారంటీ అని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. కడప అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, జగన్‌పై, వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత కుటుంబాన్నే కాకుండా, సొంత జిల్లాను, నియోజకవర్గాన్ని కూడా జగన్ మోసం చేశారని ఆరోపించారు. జగన్ కు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. తల్లిని, చెల్లిని తరిమేశారని, బాబాయిని లేపేసి మరో చెల్లి కుటుంబానికి అన్యాయం చేసిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. "2019లో సొంత బాబాయిని లేపేసింది జగన్. మొదట గుండెపోటు అన్నారు, తర్వాత గొడ్డలి వేటు అని బయటకు వచ్చింది. ఆ తర్వాత దొంగ పేపర్‌లో నారాసుర రక్తచరిత్ర అని రాసి చంద్రబాబు చేతిలో కత్తి పెట్టి ఫోటో వేశారు. కానీ, జగన్ ఎంత మోసగాడో ప్రజలకు అర్థమైంది. అందుకే వైసీపీకి ముద్దుగా గొడ్డలి పార్టీ అని పేరు పెట్టాం" అని లోకేష్ అన్నారు. జగన్ నటన చూస్తే తనకే ఆశ్చర్యం వేస్తుందని, బయట ముద్దులు పెట్టి లోపల గొడ్డలి పోట్లు వేయడం ఆయనకు అలవాటని వ్యాఖ్యానించారు. రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్ అని, రియల్ ఎస్టేట్ వ్యాపారి దస్తగిరిని జగన్ మేనమామ చంపేసి, తమపై కేసులు పెడతామని బెదిరించారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదని, ఇప్పుడు కేసులకు భయపడతామా అని ప్రశ్నించారు. కడపలో ఒక పెద్దాయన ఎగిరెగిరి పడుతున్నారని, త్వరలో ఆయన సమయం కూడా వస్తుందని, చట్టాలను ఉల్లంఘించిన వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. 2029 లోగా కడప స్టీల్ ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభం జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కడపకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా, ఒక్క సాగునీటి ప్రాజెక్టు అయినా పూర్తి చేశారా అని లోకేష్ ప్రజలను ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే బాధితులను పట్టించుకోలేదని విమర్శించారు. "యువగళం పాదయాత్రలో ఇదే కడప గడ్డపై నేను మిషన్ రాయలసీమను ప్రకటించాను. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తానని మాట ఇచ్చి, ఇప్పుడు ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం. గత రెండేళ్లలో రూ.లక్ష కోట్ల విలువైన పరిశ్రమలు రాయలసీమకు తెచ్చాం. 2029 ఎన్నికలలోపు కడప స్టీల్ ప్లాంట్‌లో కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభించే బాధ్యత నేను తీసుకుంటా," అని లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి మధ్య చిచ్చుకు సైకో బ్యాచ్ కుట్ర కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ సైకో బ్యాచ్ కుట్రలు పన్నుతోందని లోకేష్ ఆరోపించారు. "జనసేన ముసుగులో మనల్ని, టీడీపీ ముసుగులో జనసేనను ఫేక్ అకౌంట్లలో తిడతారు. మనమంతా అప్రమత్తంగా ఉండాలి. కూటమి కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా జగన్ ముఠా కుట్రలను తిప్పికొట్టాలి," అని పిలుపునిచ్చారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, పల్నాడులో తోట చంద్రయ్య వంటి కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. చేసిన మంచిని చెప్పాల్సిన బాధ్యత కేడర్ దే రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని లోకేష్ తెలిపారు. పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని, దీని కోసమే ఏటా రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మత్స్యకార భరోసా, చేనేత, మరమగ్గాలకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. 16 వేల టీచర్ పోస్టులు, 6 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేశామని, ఉగాదికి 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చామని గుర్తు చేశారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు. కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలి. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేందుకు పాస్‌పోర్టు మాత్రమేనని, కార్యకర్తలు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని మమేకం కావాలని లోకేష్ హితవు పలికారు. టీడీపీ కేడర్‌పై గత పాలకులు పెట్టిన తప్పుడు కేసులను తొలగించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. "మా చుట్టూ తిరిగితే పదవులు రావు, ప్రజల చుట్టూ తిరిగితే పదవులు వెదుక్కుంటూ వస్తాయి. పనిచేసే వారిని గుర్తించడానికే మైటీడీపీ యాప్ తీసుకువచ్చాం" అని తెలిపారు. వర్చువల్ మహానాడును విజయవంతం చేయండి. అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని పిలుపు మేరకు ఈసారి మహానాడును హైబ్రిడ్ విధానంలో వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని లోకేష్ తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో కార్యకర్తలను సమీకరించి మహానాడును విజయవంతం చేయాలని కోరారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన బాధ్యత మరింత పెరిగిందని, తనకు అప్పగించిన ప్రతి పనినీ చిత్తశుద్ధితో చేస్తానని అన్నారు. గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండండి. నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండాలని లోకేష్ గట్టిగా సూచించారు. పార్టీ శాశ్వతమని, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించవద్దని కోరారు. అధికారం వచ్చిందని అహంకారం చూపొద్దని, ప్రజలు ప్రతి కదలికను గమనిస్తున్నారని హెచ్చరించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి 2029లో ఎన్డీఏను గెలిపించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాధవీరెడ్డి కోరినట్లు కడపలోని అర్బన్ పాఠశాలలకు మౌలిక వసతులు, చెరువుల ఆధునీకరణకు నిధులు కేటాయించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. కడపలో మంత్రి నారా లోకేష్ 89వ రోజు ప్రజాదర్బార్ నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం అనంతరం నారా లోకేష్ 89వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. రాష్ట్రంలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్య, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతో పాటు కులగణన నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. భూనిర్వాసిత కోటాలో నియమితులైన జేపీఏ ఉద్యోగుల సీనియారిటీని యథావిధిగా వన్ టైం బేసిస్ భూ నిర్వాసితుల ప్రాధాన్యత కోటా కింద కొనసాగించాలని రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ భూ నిర్వాసిత రైతుల హక్కుల పరిరక్షణ ఐక్యవేదిక ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పుంగనూరు పట్టణంలోని ప్రమీలా నగర్ లో రోడ్డు ఆక్రమణకు గురైందని, సర్వే నిర్వహించి దారి ఏర్పాటుచేయాలని పట్టణానికి చెందిన హేమాద్రి కోరారు. కడప జిల్లా, పట్టణంలో బలిజ భవనానికి 50 సెంట్ల స్థలం కేటాయించడంతో పాటు బలిజ కాపులకు ఈడబ్ల్యూఎస్ కింద 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లా బలిజ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

# జగన్‌పై మంత్రి నాదెండ్ల ఫైర్

**అన్ని విమర్శలకు ఘాటు కౌంటర్**

**పల్లె వెలుగు -మే 24**



దీపం పథకంపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నాదెండ్ల ఆరోపణ

మధ్యాహ్న భోజనం బియ్యంపై విమర్శలు అవగాహనారాహిత్యంతో చేసినవేనని వ్యాఖ్య. స్పెషల్ ఫ్లైట్లపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు.. రూ.222 కోట్లు ఖర్చు చేశారని విమర్శ. 5 కిలోమీటర్ల దూరం కోసం హెలికాప్టర్ వాడిన ఘనత జగన్‌దేనని ఎద్దేవా. అమరావతి రైతుల త్యాగాన్ని గుర్తించకుండా సీఎంపై వ్యాఖ్యలు సరికాదని ఖండన. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దీపం పథకం, మధ్యాహ్న భోజనం నాణ్యత, ప్రత్యేక విమానాల వినియోగం వంటి అంశాలపై జగన్ పూర్తిగా అసత్యాలు, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాదెండ్ల మనోహర్ అన్ని విమర్శలకు గణాంకాలతో సహా ఘాటుగా సమాధానమిచ్చారు. దీపం పథకంపై పారదర్శకంగా ఉన్నాం. "దీపం పథకం కింద అర్హులైన వారందరికీ గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, దీన్ని కూడా జగన్ రాజకీయం చేయడం దారుణం" అని మనోహర్ అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే నాలుగు విడతలుగా ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు నాలుగు విడతల్లో దాదాపు 3.77 కోట్ల మంది లబ్ధిదారులకు రూ. 3,037 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ప్రస్తుతం ఐదో విడత కొనసాగుతోందని, ఇప్పటికే 48 లక్షల మంది బుక్ చేసుకున్నారని చెప్పారు. "ఇది జగన్ ప్రభుత్వంలో లాగా బటన్ నొక్కే కార్యక్రమం కాదు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈకేవైసీ, ఆధార్ అనుసంధానం ద్వారా పారదర్శకంగా అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో కోటి 20 లక్షల కనెక్షన్లు ఉన్నా, డబుల్ కనెక్షన్లు, కమర్షియల్ కనెక్షన్లు, అర్హత లేనివి పోగా, అర్హులందరికీ పథకం అందుతోంది" అని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనంపై సవాల్ డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై జగన్ చేసిన విమర్శలను మనోహర్ తిప్పికొట్టారు. "పొరుగు రాష్ట్రాల్లో ఎక్కువ ధర ఉన్నా, మన రైతులు త్యాగం చేసి ప్రభుత్వానికి నాణ్యమైన బీపీటీ, సోనా మసూరి బియ్యాన్ని అందించారు. క్యూఆర్ కోడ్ ట్యాగింగ్‌తో పండించిన రైతు నుంచి పాఠశాలకు చేరే వరకు ప్రతి దశను పారదర్శకంగా ట్రాక్ చేస్తున్నాం. దమ్ముంటే ఏ పాఠశాలకైనా వచ్చి భోజనం నాణ్యతను పరిశీలించాలని జగన్‌కు నేను సవాల్ విసురుతున్నాను" అని అన్నారు. హెలికాప్టర్ వాడిన ఘనత జగన్‌ది ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రయాణాలపై జగన్ చేసిన విమర్శలపై నాదెండ్ల తీవ్రంగా స్పందించారు. పారదర్శకంగా అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో కోటి 20 లక్షల కనెక్షన్లు ఉన్నా, డబుల్ కనెక్షన్లు, కమర్షియల్ కనెక్షన్లు, అర్హత లేనివి పోగా, అర్హులందరికీ పథకం అందుతోంది" అని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనంపై సవాల్ డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై జగన్ చేసిన విమర్శలను మనోహర్ తిప్పికొట్టారు. "పొరుగు రాష్ట్రాల్లో ఎక్కువ ధర ఉన్నా, మన రైతులు త్యాగం చేసి ప్రభుత్వానికి నాణ్యమైన బీపీటీ, సోనా మసూరి బియ్యాన్ని అందించారు. క్యూఆర్ కోడ్ "ప్రపంచంలోనే అరుదైన రికార్డు జగన్‌కు ఉంది. ఉండవల్లిలోని తన ఇంటి నుంచి 5 కిలోమీటర్ల దూరంలోని అమరావతికి హెలికాప్టర్‌లో వెళ్లిన మహానుభావుడు ఆయన. తన ఐదేళ్ల పాలనలో స్పెషల్ ఫ్లైట్లు, హెలికాప్టర్ల కోసం రూ. 222 కోట్లు ప్రజాధనం ఖర్చు చేసిన జగన్, ఈరోజు ఇతరులను విమర్శించడం హాస్యాస్పదం" అని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ పార్టీ పనులకు పార్టీ నిధులతో, వ్యక్తిగత పనులకు తన సొంత సంపాదనతో ప్రయాణిస్తారని, జగన్‌లా కాంట్రాక్టర్లను బెదిరించి ప్రైవేట్ విమానాల్లో తిరగలేదని అన్నారు.

# 48.1 డిగ్రీలు -పిడుగురాళ్లలో రాళ్లు పగిలే ఎండ

## -నిప్పుల కొలిమిలా ఏపీ

పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత

పలు జిల్లాల్లో 47 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు. రాష్ట్రంలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా నమోదు. వచ్చే సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరిక.



ఆంధ్రప్రదేశ్‌లో వేసవి తన ప్రతాపాన్ని తీవ్రస్థాయిలో చూపిస్తోంది. రాష్ట్రం అగ్నిగుండాన్ని తలపిస్తుండగా, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పిడుగురాళ్లలో నిన్న 47.6 డిగ్రీలుగా నమోదైన ఉష్ణోగ్రత, ఇవాళ మరింత పెరిగి 48.1 డిగ్రీలకు చేరింది. రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. ఇక ఇతర ప్రాంతాల్లోనూ భానుడు భగభగమంటున్నాడు. బాపట్ల జిల్లా వేటపాలెం, కృష్ణా జిల్లా నందివాడలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా టి.గుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీలు, ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నెల్లూరు జిల్లా కావలిలో 46.4 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాడు 18 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైగా, 20 జిల్లాల్లోని సుమారు 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

# స్త్రీ శక్తి' థీమ్‌తో 'మహానాడు-2026' పండుగలా జరపాలన్న చంద్రబాబు

**ఈ ఏడాది మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ నిర్ణయం**

**మొత్తం 20 తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్ బ్యూరో సమావేశంలో తీర్మానం.**



మహానాడును పండుగలా జరపాలని పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు. ఇంధన పొదుపులో భాగంగా వర్చువల్‌గా జరిగిన పొలిట్ బ్యూరో సమావేశం. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించాలని ఆదేశం. తెలుగుదేశం పార్టీ ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు ఈసారి 'స్త్రీ శక్తి' థీమ్‌తో జరగనుంది. ఈ మేరకు పార్టీ పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం తీసుకుంది. మే 27, 28 తేదీల్లో హైబ్రిడ్ విధానంలో జరగనున్న మహానాడులో మొత్తం 20 తీర్మానాలను ప్రవేశపెట్టాలని తీర్మానించింది. గురువారం నాడు ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం వర్చువల్ పద్ధతిలో జరిగింది. ఇంధన పొదుపు చర్యలలో భాగంగా జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పాల్గొనగా, మిగిలిన పొలిట్ బ్యూరో సభ్యులు వివిధ ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ సమావేశంలో మహానాడు నిర్వహణ, అజెండాపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మహానాడులో ప్రవేశపెట్టాల్సిన తీర్మానాలపై చంద్రబాబు కీలక సూచనలు చేశారు. మొత్తం 20 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం తెలిపింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 10, తెలంగాణకు 4, అండమాన్‌కు 1 తీర్మానం ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఉమ్మడి తీర్మానాలు, చివరగా ఒక కీలక రాజకీయ తీర్మానాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఈ ఏడాది మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని నిర్ణయించినందున, కార్యక్రమం మొత్తం ఆ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు, వారి హక్కులకు టీడీపీ కట్టుబడి ఉందని, ఆ విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలోనూ మహిళలనే భాగస్వాములను చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వీటితో పాటు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల వంటి అంశాలపై మహానాడులో కూలంకషంగా చర్చ జరగాలని ఆదేశించారు. 'మన దేశం-మన బాధ్యత' పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న పొదుపు చర్యలపైనా ప్రత్యేకంగా చర్చించాలని సూచించారు. రాష్ట్రంలో 'ప్రత్యర్థి పార్టీ' పేరిట జరుగుతున్న అరాచకాలను, కుట్రలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారిలో అవగాహన పెంచేలా మహానాడు కార్యక్రమాలు ఉండాలని పొలిట్ బ్యూరో అభిప్రాయపడింది. ఎన్టీఆర్ సిద్ధాంతాలు, తెలుగుదేశం పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేసేలా ప్రత్యేక ప్రజెంటేషన్లు ఇవ్వాలని కూడా నిర్ణయించారు. హైబ్రిడ్ పద్ధతిలో ఈసారి మహానాడు జరుగుతున్నప్పటికీ, దాని స్ఫూర్తి మాత్రం తగ్గకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. మహానాడును ఒక పండుగలా నిర్వహించాలని, రెండు రోజుల ముందు నుంచే ప్రతి ఇంటిపైనా టీడీపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com